



కొలాంగూడలో కొలాం ఇల్లు

అభివృద్ధికి ఆమడదూరంలో..

- కనీస సౌకర్యాలు లేక జనం అవస్థలు
- వేసవిలో వాగు నీరే తాగు నీరు
- జన్‌మన్ పథకం పీవీటీజీల జీవితాల్లో వెలుగులు నింపేనా...

కొలాం గిరిజన గూడాలు

కాసిపేట, ఫిబ్రవరి 19: అంతరించిపోతున్న ఆదిమ గిరిజన తెగలను సజీవంగా ఉంచేందుకు కేంద్ర ప్రభుత్వం ఈ యేడాది జనవరిలో జన్ మన్ పథకాన్ని అమలులోకి తెచ్చింది. దీంతో పీవీటీజీలకు కనీస సౌకర్యాలైన విద్య, వైద్యం, తాగునీరు, గృహవసతి, రహదారి సౌకర్యాలు, సంక్షేమ పథకాలను అమలు పరిచేందుకు రూ.24 వేల కోట్లను కేటాయించింది. ఈ పథకం గిరిజన జీవితాల్లో వెలుగులు నింపుతుందని ఆశతో ఎదురుచూస్తున్నారు. ఇప్పటికే అధికారులు పీవీటీజీ గ్రామాల్లో అవగాహన సదస్సులు నిర్వహించి జిల్లాలో 21 గ్రామాలను ఎంపిక చేసి పూర్తి నివేదికలను సిద్ధంచేశారు.

యాచక వృత్తిలోనే తోటి కులం

జిల్లాలో కేవలం 125 కుటుంబాలు ఉన్న తోటిలు 414 మంది జనాభా ఉన్నారు. అక్షరాస్యతలో అట్టడుగు స్థానంలో ఉన్న వీరు నేటికి కొంత మంది యాచక వృత్తిని నమ్ముకుని జీవనం సాగిస్తున్నారు. గత ప్రభుత్వాలు ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టినా క్షేత్రస్థాయిలో అర్హులకు ప్రభుత్వ ఫలాలు అందడం లేదనే విమర్శలు ఉన్నాయి. దీంతో నేటికి దుర్భర జీవితాలను అనుభవిస్తున్నారు. ఈ పథకం తోటిల జీవితాల్లో వెలుగులు నింపుతుందని ఆశ పడుతున్నారు.

వాగునీరే తాగునీరు

గిరిజన కొలాం గూడాలు ఎక్కువ శాతం అడవికి సమీపంలోని కొండగుట్టలపై నివసిస్తుంటారు. వేసవిలో భూగర్భ జలాలు అడుగంటి పోవడంతో చేతి పంపుల నుంచి నీరందడం లేదు. మండలంలోని తిర్యలాపూర్, కొలాంగూడలో యేటా వాగునీరు పైనే ఆధారపడి జీవిస్తున్నారు. ఈ పథకంతోనైనా తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభించనుందని ఆశ పడుతున్నారు.

జన్ మన్ పథకం ద్వారా జిల్లాలో 21 గూడాల ఎంపిక

ప్రధానమంత్రి జన్ జాతి ఆదివాసీ న్యాయ మహా అభియాన్ (జన్‌మన్) పథకం ద్వారా జిల్లాలోని 21 గూడాలను గిరిజన శాఖ ఎంపిక చేసింది. ఇందులో 7 తోటి గ్రామాలు కాగా, 14 కొలాం గిరిజన గూడాలున్నాయి. 459 కుటుంబాల్లో 1981 మందికి లబ్ధి చేకూరనున్నట్లు అధికారులు వెల్లడించారు. గుర్తించిన ఆదివాసీ గిరిజన గ్రామాల్లో కనీస సౌకర్యాలు ఏర్పాటు చేసేందుకు అధికారులు నివేదికలు తయారు చేశారు. అందుబాటులో ఉన్న పాఠశాలలను బలోపేతం చేసి ఇంగ్లీష్ విద్యను అందించేందుకు ఉపాధ్యాయులకు ప్రత్యేక శిక్షణ అందించనున్నారు. ప్రతి వంద కుటుంబాలకు అంగన్‌వాడీ కేంద్రం ఏర్పాటు చేసి



జన్ మన్ పథకంపై అవగాహన కల్పిస్తున్న గిరిజన శాఖ అధికారులు

పౌష్టి కాహారం అందజేయనున్నారు. గిరివికాసం కింద బోర్లు, మోటార్లు అందించి వ్యవసాయం కోసం వసతులు కల్పించేందుకు అధికారులు చర్యలు చేపట్టారు. నిరుద్యోగుల ఆసక్తిని గుర్తించి వారికి ఐటీడీఏ ద్వారా ఉచిత భోజనం, నివాసం కల్పించి వృత్తి నైపుణ్యాల్లో శిక్షణ ఇచ్చి ఉద్యోగాలు కల్పించేందుకు చర్యలు చేప ట్టనున్నారు. ఈ పథకం ద్వారా పీవీటీజీలకు మంచి రోజులు రానున్నాయి.

ఆర్థికంగా బలోపేతం చేసేందుకు వీడీవీకే కేంద్రాలు ఏర్పాటు
:గంగారాం, డీటీడీవో



అటవీ ఉత్పత్తులపై ఆధారపడి జీవించే పీవీటీజీల కోసం జిల్లాలో రెండు వీడీవీకే కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నాం. కాసిపేట మండల కేంద్రం తోపాటు జన్నారంలో కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నాం. అటవీ ఉత్పత్తులైన బంక, తేనె, ఇప్ప పూలను స్థానికంగా అమ్ముకుని కొలాంలు ఆర్థికంగా బలపడవచ్చు. ఎంపిక చేసిన గ్రామాల్లో విద్య, వైద్యం అందించేందుకు నివేదికలు సిద్ధం చేసి ఉన్నతాధికారులకు అందించాలి.

ప్రాథమిక స్థాయిలో లబ్ధిదారులను గుర్తించాలి
ఆత్రం మహేష్, కొలాం సేవా సమితి జిల్లా అధ్యక్షుడు



గిరిజన అధికారులు ప్రాథమిక స్థాయిలో లబ్ధిదారులను గుర్తించి ఆర్థిక సహాయం అందించే విధంగా చర్యలు చేపట్టాలి. అలాగే రహదారి సౌకర్యం లేని గిరిజన గూడాల్లో రహదారి సౌకర్యం మెరుగుపర్చి విద్య, వైద్యం అందించే విధంగా చూడాలి. గిరిజన గూడాల్లో ఆరోగ్య ఉపకేంద్రాలను ఏర్పాటు చేసి వైద్యం అందుబాటులోకి తేవాలి. పాఠశాల ఏర్పాటు చేసి విద్యనందించాలి.

కాంగ్రెస్ సేవాదళ్ జిల్లా అధ్యక్షురాలిగా వనజారాణి



నస్పూర్, ఫిబ్రవరి 19: తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ జిల్లా అధ్యక్షురాలిగా సీసీసీ కార్నర్‌కు చెందిన వనజారాణిని నియమిస్తూ ఎమ్మెల్సీ మహేష్‌కుమార్ గౌడ్ ఉత్తర్వులు జారీ చేశారు. సోమవారం హైదరాబాద్‌లో నియామక పత్రాన్ని ఏఐసీసీ కార్యదర్శి, తెలంగాణ ఇన్‌చార్జి రోహిత్ చౌదరి, కాంగ్రెస్ సేవాదళ్ చీఫ్ అర్గనైజర్ భవాని త్రివేదిల చేతుల మీదుగా వనజారాణి అందుకున్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల గెలుపునకు కృషి చేస్తానని వనజారాణి అన్నారు.

మార్కెట్ కమిటీ అధ్యక్షురాలిగా అవకాశం ఇవ్వాలి

బెల్లంపల్లి, ఫిబ్రవరి 19: బెల్లంపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షురాలిగా అవకాశం ఇవ్వాలని మాజీ కౌన్సిలర్ రొడ్డ శారదశ్యాం సోమవారం ఎమ్మెల్యే గడ్డం వినోద్‌కు వినతిపత్రం అందించారు. తనకు అవకాశం కల్పిస్తే మార్కెట్ కమిటీ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు.

మోడల్ స్కూల్‌లో ప్రవేశాలకు ఆహ్వానం

కాసిపేట, ఫిబ్రవరి 19: కాసిపేటలోని తెలంగాణ మోడల్ స్కూల్‌లో 6వ తరగతి నుంచి ఇంటర్ వరకు రానున్న విద్యా సంవత్సరానికి అడ్మిషన్లను స్వీకరిస్తున్నామని కళాశాల ప్రిన్సిపాల్ అందె నాగమల్లయ్య సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 22లోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. మరిన్ని వివరాలకు మోడల్ స్కూల్‌లో సంప్రదించాలన్నారు.

గూడెంలో కొనసాగుతున్న బ్రహ్మోత్సవాలు

దండేపల్లి, ఫిబ్రవరి 19: గూడెం రమా సహిత సత్యనారాయణ స్వామి బ్రహ్మోత్సవాలు సోమవారం ఘనంగా కొనసాగుతున్నాయి. ప్రధానాలయంలో స్వామివారికి నిత్య విధి, ఆరగింపు, తీర్థ ప్రసాదాల గోష్టి, విశ్వక్సేనాధారణ, దీక్ష కంకణధారణను అర్చకులు వేదమంత్రోచ్చరణ నడుమ జరిపించారు. స్వామి ప్రధానాలయ ప్రాంగణంలో సప్తహం కొనసాగుతున్నాయి. భక్తులు సత్యదేవున్ని దర్శించుకొని బ్రహ్మోత్సవాలను తిలకించారు. భక్తులకు ఇబ్బందులు కలగకుండా సౌకర్యాలు కల్పిస్తున్నామని ఈవో సంకటాల శ్రీనివాస్ పేర్కొన్నారు.

40 మందిపై పిచ్చికుక్క దాడి

మంచిర్యాల కలెక్టరేట్, ఫిబ్రవరి 19: జిల్లా కేంద్రంలోని రాంనగర్, ఎల్ఐసీ కాలనీల్లో సోమవారం పిచ్చి కుక్క దాడి చేసి 40 మందిని గాయపర్చింది. గాయాలపాలైన వారు మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రిలో చేరారు. ఉదయం నుంచి కుక్క కాలనీల్లో తిరుగుతూ కనిపించిన వారిని గాయపరిచిందని తెలిపారు. ఇంట్లో నుంచి బయటకు వెళ్లాలంటే భయంగా ఉందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కాలనీల్లో కుక్కలను నియంత్రించాలని కోరారు.

గర్భిణీ మృతిపై ఆసుపత్రి ఎదుట ఆందోళన

చెన్నూరు, ఫిబ్రవరి 19: పట్టణంలోని శ్రీకిరణ్ ఆసుపత్రిలో వైద్యుల నిర్లక్ష్యంతో గర్భిణి రాపేని మంగ (26) మృతి చెందిందని కుటుంబ సభ్యులు ఆసుపత్రి ఎదుట ఆందోళనకు దిగారు. మహారాష్ట్ర గడ్చిరోలి జిల్లా సిరొంచ తాలూకా కారస్‌పల్లి గ్రామానికి చెందిన మంగకు ఆదివారం సాయంత్రం పురిటి నొప్పులు రావడంతో భర్త రాజబాపు, కుటుంబీకులు శ్రీకిరణ్ ప్రసూతి సర్జికల్ నర్సింగ్ హోంకు తీసుకువచ్చారు. సోమవారం ఉదయం 3 గంటల ప్రాంతంలో మంగకు సిజేరియన్ చేశారు. పాప జన్మించగా బరువు తక్కువ ఉందని పక్కనే ఉన్న పిల్లల ఆసుపత్రిలో చేర్పించారు. సిజేరియన్ అనంతరం మంగ తీవ్ర అస్వస్థతకు గురి కావడంతో హుటాహుటిన మంచిర్యాలలోని కార్పొరేట్ ఆసుపత్రికి తరలించారు. అప్పటికే మంగ మృతి చెందినట్లు అక్కడి వైద్యులు పేర్కొన్నారు. వైద్యుల నిర్లక్ష్యం మూలంగానే మంగ మృతిచెందిందని బంధువులు సోమవారం ఆసుపత్రి ఎదుట బైఠాయించారు. పోలీసులు ఆసుపత్రి వద్ద బందోబస్తు ఏర్పాటు చేశారు. మంగ మృతదేహన్ని పోస్టుమార్టం నిమిత్తం మంచిర్యాలలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ఉంచినట్లు బంధువులు తెలిపారు. విషయంపై చెన్నూరు సీఐ రవీందర్‌ను సంప్రదించగా ఎలాంటి ఫిర్యాదు రాలేదని ఆయన పేర్కొన్నారు.

సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం

బెల్లంపల్లి, ఫిబ్రవరి 19 : పెరికపల్లి, బట్వాన్‌పల్లి,మన్నెగూడెం గ్రామాల్లో సోమవారం సీసీ రోడ్ల నిర్మాణ పనులను ఎమ్మెల్యే వినోద్ ప్రారంభించారు. గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తానన్నారు. నాయకులు రాంచందర్, సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

సమ్మక్క జాతరకు ప్రత్యేక చర్యలు



మేడారం జాతర బస్సులను ప్రారంభించి మాట్లాడుతున్న ఎమ్మెల్యే, మంచిర్యాల జాతర ఏర్పాట్లు పరిశీలిస్తున్న సీపీ

బెల్లంపల్లి, ఫిబ్రవరి 19: మేడారం జాతరకు వెళ్లే భక్తుల సౌకర్యార్థం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని ఎమ్మెల్యే గడ్డం వినోద్ అన్నారు. సోమవారం ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో మేడారం ప్రత్యేక బస్సులను ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ జాతరకు వెళ్లే ప్రజలు ఆర్టీసీ బస్సులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. మేడారం జాతరలో భక్తులకు ఇబ్బందులు కలుగకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. లింగాపూర్ శివాలయంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ నెల 23 నుంచి 25 వరకు జరిగే గాంధారి మైసమ్మ జాతర పోస్టర్లను విడుదల చేశారు. మున్సిపల్ చైర్‌పర్సన్ జక్కుల శ్వేత, నాయకులు రాంచందర్, రమేష్, సూరిబాబు, నాతరి స్వామి, ప్రదీప్, శంకర్, ప్రభాకర్ పాల్గొన్నారు.

మందమర్రి టౌన్ : రాష్ట్ర ప్రభుత్వానికి సమ్మక్క సారలమ్మ ఆశీస్సులు ఉండాలని చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి తెలిపారు. సోమవారం ఆర్టీసీ బస్టాండ్‌లో జాతర స్పెషల్ బస్సుల ప్రారంభోత్సవానికి హాజరై మాట్లాడారు. ఎన్నికలలో ఇచ్చిన నాలుగు గ్యారంటీలు నెరవేర్చామని, తమ పథకాలను జీర్ణించుకోలేక బీఆర్ఎస్ నాయకులు లేని పోని ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. మేడారంలో జరిగే జాతరకు 45 స్పెషల్ బస్సులను ఏర్పాటు చేశామన్నారు. నాయకులు బండి సదానందం, గుడ్ల రమేష్, కిరణ్, మహంత్ అర్జున్‌కుమార్ ఉన్నారు.

పాలవాగు వద్ద జరిగే జాతర ఏర్పాట్లను ఎమ్మెల్యే పరిశీలించారు. జాతరకు సింగరేణి యాజమాన్యం మెరుగైన ఏర్పాట్లు చేసిందన్నారు.

భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించాలి

ఏసీసీ: సమ్మక్క సారలమ్మ జాతరకు వచ్చే భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించాలని రామగుండం పోలీస్ కమిషనర్ శ్రీనివాసులు అన్నారు. జిల్లా కేంద్రంలోని గోదావరి తీరంలో సమ్మక్క సారలమ్మ గద్దెల వద్ద ఏర్పాట్లను పరిశీలించారు. భక్తులకు టెంట్లు ఏర్పాటు చేయాలని, అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ఠమైన బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. భక్తుల సౌకర్యం కోసం కంట్రోల్ రూం ఏర్పాటు, జాతరలో దొంగతనాలు జరగకుండా స్పెషల్ టీంను ఏర్పాటు చేశామన్నారు. ఏసీపీ ఆర్.ప్రకాష్, పట్టణ ఇన్‌స్పెక్టర్ రవీందర్, మహిళా ఇన్‌స్పెక్టర్ ప్రవీణ్‌కుమార్, రూరల్ ఇన్‌స్పెక్టర్ అశోక్, ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్‌నరేష్ పాల్గొన్నారు.

గృహ నిర్మాణ అనుమతులపై విచారణ

- ఆంధ్రజ్యోతి కథనానికి స్పందన
- విచారణ చేపట్టిన ఆర్జేడీ



విచారణ చేస్తున్న ఆర్‌జేడీ

నస్పూర్, ఫిబ్రవరి 19: నస్పూర్ మున్సిపాలిటీ కమిష నర్ తన్నీరు రమేష్ బదిలీపై వెళ్తూ నిబంధనలకు విరుద్ధంగా తొమ్మిది గృహ నిర్మాణాలకు ఇచ్చిన అనుమతులు వివాదస్పదంగా మారాయి. 'బదిలీపై వెళుతూ ఇళ్ళ నిర్మాణాలకు అనుమతులు' శీర్షికన ఆదివారం ఆంధ్రజ్యోతిలో కథనం ప్రచురితమైంది. దీంతో స్పందించిన మున్సిపల్ ఉన్నతాధికారులు విచారణకు ఆదేశించారు. సోమవారం వరంగల్ రీజియన్ జాయింట్ డైరెక్టర్ (ఆర్‌జేడీ) షాహిద్ మసూద్ మున్సిపల్ కార్యాలయంలో విచారణ ప్రారంభించారు. కమిషనర్ ఎప్పటి నుంచి లీవ్‌లో ఉన్నాడు, బదిలీపై ఏ రోజున రిలీవ్ అయ్యారు, ఎప్పుడు బిల్డింగ్ అనుమతులు ఇచ్చాడనే కోణంలో విచారణ జరుగుతున్నట్లు తెలిసింది. ప్రస్తుత కమిషనర్ సీహెచ్ సతీష్, టీపీఎస్ సతీష్, ఆర్ఓ సతీష్‌లను అడిగి తెలుసుకున్నారు.

బిల్డింగ్ అనుమతులపై వచ్చిన ఆరోపణలపై సమగ్ర విచారణ జరిపి నివేదికను డీఎంఏకు నివేదిక అందజేస్తాన ని విచారణాధికారి, ఆర్‌జేడీ షాహిద్ మసూద్ తెలిపారు.

కాళేశ్వరం స్కాంతో ఖజానా ఖాళీ

మందమర్రి టౌన్, ఫిబ్రవరి 19: బీఆర్ఎస్ పాలనలో కాళేశ్వరం ప్రాజెక్టు పేరిట ఖజానా ఖాళీ చేయడంతోపాటు లక్ష కోట్ల కుంభకోణానికి పాల్పడ్డారని, నిర్మించిన మూడేళ్ళకే ప్రాజెక్టు కథ కంచికి చేరిందని ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి ఆరోపించారు. సోమవారం విలేకరులతో మాట్లాడుతూ ఇటీవల అసెంబ్లీ సమావేశాల్లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కాళేశ్వరం ప్రాజెక్టుపై చర్చ పెడితే మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నల్గొండ సభలో నీళ్ల గురించి లొల్లి పెడుతున్నాడన్నారు. ప్రజలకు తాగు నీరు అందిస్తామని ప్రవేశపెట్టిన మిషన్ భగీరథలో రూ.40 వేల కోట్ల స్కాం చేశారని, నియోజకవర్గం వెళ్తే ప్రజలు తాగు నీటి గురించి అడుగుతున్నారని, బోర్‌లు వేయాలని కోరుతున్నారన్నారు. కాళేశ్వరం, మేడిగడ్డ కాకుండా సుందిళ్ల కూడా కుప్పకూలే దశకు చేరుకున్నాయన్నారు.

గాంధారిఖిల్లాను సందర్శించిన ఎమ్మెల్యే



గాంధారి జాతర పోస్టర్లను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే

రామకృష్ణాపూర్, ఫిబ్రవరి 19: బొక్కలగుట్ట గాంధారి ఖిల్లాను సోమవారం ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి సందర్శించారు. ఆయన మాట్లాడుతూ భక్తులకు అసౌకర్యం కలగకుండా వసతులు కల్పించాలని కలెక్టర్‌ను కోరారు. ఈ నెల 23 నుంచి 25 వరకు జరిగే జాతరకు భక్తులు మొక్కులు చెల్లించు కోవాలన్నారు.

మందమర్రి టౌన్: గాంధారి మైసమ్మ తల్లి జాతర పోస్టర్లను ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి కమిటీ నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ జాతరకు వచ్చే భక్తులకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు.

జన్నారం : గాంధారి మైసమ్మ జాతర పోస్టర్లను ఎస్ఐ సతీష్ విడుదల చేశారు. భూమేష్, ప్రభాకర్, వెంకయ్య,రాజన్న,రమేష్ పాల్గొన్నారు.

ఇసుక ట్రాక్టర్లను అడ్డుకున్న గ్రామస్థులు



ఇసుక ట్రాక్టర్లను అడ్డుకుంటున్న గ్రామస్థులు, ట్రాక్టర్, ఎక్స్‌కావేటర్‌ను పట్టుకున్న ఆర్ఐ

నెన్నెల, ఫిబ్రవరి 19: ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఇసుక రీచ్‌తో ఈ ప్రాంతానికి నష్టం జరుగుతోందని, ఇసుకను తరలించవద్దంటూ జంగాల్‌పేట, కర్జి గ్రామస్థులు ఆందోళనకు దిగారు. ఖర్జి వాగు నుంచి బెల్లంపల్లికి తరలిస్తున్న 300 ట్రాక్టర్లను సోమవారం అడ్డుకున్నారు. ట్రాక్టర్ల యజమానులు రీచ్‌కు చేరుకుని ప్రభుత్వం ఇసుక కేటాయించడం వల్లే ట్రాక్టర్లు నడిపిస్తున్నామని, అడ్డగించడం సబబు కాదని వాదించారు. ట్రాక్టర్ల ఓనర్లు, గ్రామస్థుల మధ్య వాగ్వాదం జరిగింది. రెండు ఎకరాల్లో మాత్రమే తవ్వకాలు జరిపేందుకు అనుమతి ఉండగా ఇష్టారీతిని తవ్వకాలు సాగించడంతో భూగర్భ జలాలు అడుగంటి పోయాయని గ్రామస్థులు చెప్పారు. బోర్లలో నీరు రావడం లేదని, నీరందక పంటలు దెబ్బతింటున్నాయన్నారు. నిత్యం వందల ట్రాక్టర్లు నడుస్తుండ టంతో రోడ్లు పాడైపోతున్నాయన్నారు. ఈ ప్రాంత అభివృద్ధికి ప్రభుత్వం డీఎంఎఫ్‌టీ నిధులు కూడా మంజూరు చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రూరల్ సీఐ అఫ్జలుద్దీన్, ఎస్సై శ్యామ్‌పటేల్ చేరుకొని గ్రామస్థులతో మాట్లాడారు. పరిస్థితి గూర్చి ఉన్నతాధికారులకు ఫోన్‌లో వివరించారు. ట్రిప్పులు బుకింగ్ చేసుకొని వచ్చిన ట్రాక్టర్లను పంపించాలని సూచించారు. మైనింగ్ అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో గ్రామస్థులు ఆందోళన విరమించారు. అనంతరం మండల కేంద్రానికి చేరుకొని ఇసుక రీచ్ అనుమతులు రద్దు చేయాలని తహసీల్దార్ సబ్బ రమేష్‌కు వినతి పత్రం అందజేశారు. మాజీ సర్పంచ్ సత్యనారాయణ, నాయకులు చింత మధూకర్, గొలుసులు మధునయ్య, సమ్మయ్య, చిలుకయ్య, గౌతమ్, విద్యాసాగర్, తిరుపతిగౌడ్, సాయి ఉన్నారు.

ఇసుక వాహనాలు పట్టివేత

జైపూర్: రసూల్‌పల్లె వద్ద అక్రమంగా ఇసుక తరలిస్తున్నారనే సమాచారం మేరకు సోమవారం తెల్లవారుజామున లారీ, ఎక్స్‌కావేటర్, ట్రాక్టర్‌ను పట్టుకున్నట్లు మైనింగ్ ఏడీ బాలు తెలిపారు. ఆయన మాట్లాడుతూ అనుమతులు లేకుండా లారీల ద్వారా తరలిస్తున్నారనే సమాచారం మేరకు సిబ్బందితో దాడి చేసి వాహనాలను పట్టుకున్నామన్నారు. వాహనాలను జైపూర్ పోలీస్‌స్టేషన్‌కు తరలించామన్నారు. అనుమతులు లేకుండా ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

వేమనపల్లి: జిల్లెడ శివారులోని ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టు కాలువ సమీపంలోని మట్టిని అక్రమంగా రోడ్డు నిర్మాణానికి వినియోగిస్తున్న ఏడు ట్రాక్టర్లు, ఎక్స్‌కావేటర్‌ను సోమవారం పట్టుకున్నట్లు ఆర్ఐ లక్ష్మణ్ తెలిపారు. జిల్లెడ నుంచి జక్కేపల్లి గ్రామానికి మంజూరైన రోడ్డు నిర్మాణానికి అనుమతి లేకుండా మట్టిని తరలిస్తున్నట్లు ఆర్ఐ చెప్పారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం అనుమతి తీసుకున్న తర్వాతనే రోడ్డు నిర్మాణానికి మట్టిని తీసుకువెళ్లాలని సూచించారు. కాగా రోడ్డు నిర్మాణ పనులను తాత్కాలికంగా నిలిపివేశారు.

లోక్‌సభ ఎన్నికల్లో బీఆర్ఎస్, బీజేపీకి గుణపాఠం చెప్పాలి

ఏసీసీ, ఫిబ్రవరి 19: రానున్న లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ, బీఆర్ఎస్‌కు ప్రజలు గుణపాఠం చెబుతారని టీపీసీసీ సీనియర్ అధికార ప్రతినిధి ఉమేష్ అన్నారు. సోమవారం ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేంసాగర్‌రావు నివాసంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. అయోధ్యలో రాముని విగ్రహాన్ని ప్రధాని మోదీ ఎలా ప్రతిష్ఠిస్తారని ప్రశ్నించారు. బీజేపీ ఓట్ల కోసమే రామున్ని వాడుకుంటుందన్నారు. లక్ష కోట్లు పెట్టి ప్రాజెక్టు కడితే లక్ష ఎకరాలకు నీరివ్వలేని దుస్థితి నెలకొందన్నారు. కాంగ్రెస్ హయాంలో కట్టిన ప్రాజెక్టులు ఇప్పటికీ చెక్కు చెదరకుండా ఉన్నాయన్నారు. నాయకులు చిట్ల సత్యనారాయణ, నరేష్, పూదరి తిరుపతి పాల్గొన్నారు.

జాతీయ స్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు సీఈవో విద్యార్థి

బెల్లంపల్లి, ఫిబ్రవరి 19: జాతీయ స్థాయి సాఫ్ట్‌బాల్ అసోసియేషన్ జూనియర్ మీట్‌కు బెల్లంపల్లిలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల సెంటర్ ఆఫ్ ఎక్సలెన్సీ విద్యార్థి జంగంపల్లి ప్రణయ్ చరణ్ సోమవారం రాష్ట్ర జట్టుతో కలిసి వెళ్లినట్లు ప్రిన్సిపాల్ ఐనాల సైదులు తెలిపారు. పాఠశాలలో విద్యార్థి, తల్లిదండ్రులను ప్రిన్సిపాల్ అభినందించారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ పాట్నాలో ఈ నెల 21 నుంచి 23 వరకు జరిగే జాతీయస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీల్లో తెలంగాణ జట్టులో ప్రణయ్ చరణ్ పాల్గొనున్నట్లు తెలిపారు. పీఈటీలు వామన్, రాకేష్‌కుమార్, సాఫ్ట్‌బాల్ అసోసియేషన్ జిల్లాఅధ్యక్షప్రధాన కార్యదర్శులు పోచన్న, కిరణ్‌కుమార్, వేణుగోపాల్, శ్రీనివాస్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పారదర్శకంగా ఓటరు జాబితా



మాట్లాడుతున్న కలెక్టర్ బదావత్ సంతోష్

మంచిర్యాల కలెక్టరేట్, ఫిబ్రవరి 19: ఫొటో ఓటరు జాబితా సవరణ కార్యక్రమం 2024లో భాగంగా ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఓటు జాబితా రూపకల్పన, సవరణ పారదర్శకంగా జరిగిందని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్ పేర్కొన్నారు. సోమవారం హైదరాబాద్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్‌లు, అదనపు కలెక్టర్‌లు, ఎన్నికల అధికారులతో సమావేశం నిర్వహించారు. రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి మాట్లాడుతూ ఫారం 6,7,8ల ద్వారా అందిన దరఖాస్తులను ఆన్‌లైన్‌లో నమోదు చేసి తుది జాబితాను ప్రకటించామన్నారు. కలెక్టర్ బదావత్ సంతోష్ మాట్లాడుతూ సమగ్రమైన ఓటరు జాబితా రూపొందించామన్నారు. పార్లమెంట్ ఎన్నికలకు అధికారులు, సిబ్బందికి శిక్షణ, చెక్‌పోస్టుల ఏర్పాటుపై కార్యాచరణ రూపొందించామన్నారు. అదనపు కలెక్టర్ మోతిలాల్, ఆర్డీవో రాములు, చెన్నూరు ప్రత్యేక సబ్‌కలెక్టర్ సిడాం దత్తు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రజావాణి

మంచిర్యాల కలెక్టరేట్, ఫిబ్రవరి 19: ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తున్నామని కలెక్టర్ బదావత్ సంతోష్ పేర్కొన్నారు. సోమవారం కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ మోతిలాల్, ఆర్డీవోలు రాములు, హరికృష్ణలతో కలిసి ప్రజావాణిలో అర్జీదారుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. బెల్లంపల్లి, నస్పూర్, భీమారం, తాండూర్, మంచిర్యాల, దండేపల్లి, హాజీపూర్, కాసిపేటల నుంచి వచ్చిన వారు దరఖాస్తులు అందజేశారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణిలో 57 దరఖాస్తులు అందాయని, పరిశీలించి పరిష్కరించేందుకు అధికారుల సమన్వయంతో కృషి చేస్తామని తెలిపారు. సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

డీపీఆర్‌వోగా బాధ్యతల స్వీకరణ



మంచిర్యాల కలెక్టరేట్, ఫిబ్రవరి 19: జిల్లా పౌర సంబంధాల అధికారిగా జె.శారద సోమవారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం కలెక్టర్ బదావత్ సంతోష్‌ను మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందించారు. కలెక్టర్ మాట్లాడుతూ విధులను సమర్థవంతంగా నిర్వహించాలని, క్షేత్రస్థాయిలో ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాలపై మీడియా సమన్వయంతో ప్రజలకు మరింత చేరువగా విధులు నిర్వహించాలని సూచించారు.

చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే పీడీ యాక్టు

ఏసీసీ, ఫిబ్రవరి 19: చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే పీడీ యాక్టు నమోదు చేస్తామని సీపీ శ్రీనివాసులు అన్నారు. సోమవారం ఏసీపీ కార్యాలయం, పట్టణ, మహిళ పోలీస్‌స్టేషన్‌లను సందర్శించారు. రికార్డులను పరిశీలించి పెండింగ్ కేసుల వివరాలు తెలుసుకున్నారు. సీపీ మాట్లాడుతూ గతంలో నేర చరిత్ర ఉండి ప్రస్తుతం సత్ప్రవర్తనతో ఉంటే రౌడీషీట్లు ఎత్తివేస్తామన్నారు. భూకబ్జాలు, దౌర్జన్యాలకు పాల్పడే వారిపై, పీడీఎస్ బియ్యం అక్రమ రవాణా, గుడుంబా, గంజాయి రవాణాపై ప్రత్యేక నిఘా ఉంటుందన్నారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదన్నారు. సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా శివాజీ జయంతి



లక్షెట్టిపేటలో శివాజీ విగ్రహం వద్ద మాట్లాడుతున్న రఘునాథ్‌రావు

లక్షెట్టిపేటరూరల్, ఫిబ్రవరి 19: పట్టణంలోని కరీంనగర్ చౌరస్తాలో ఛత్రపతి శివాజీ జయంతిని సోమవారం ఘనంగా నిర్వహించారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు వెరబెల్లి రఘునాథ్‌రావు శివాజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఐబీ గెస్ట్ హౌజ్ నుంచి కరీంనగర్ చౌరస్తా వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. హిందూ ధర్మం కోసం పోరాడిన యోధుడు శివాజీ అన్నారు. నాయకులు రజనీష్ జైన్, బొప్పు కిషన్,గోపతి రాజన్న, రమేష్‌చంద్, ప్రభాకర్, రవిగౌడ్, ఉమేష్,వెంకటేష్,సంజీవ్ పాల్గొన్నారు.

వేమనపల్లి: మండల కేంద్రంలో శివాజీ మహారాజ్ జయంతి వేడుకలను జిల్లా ఆరె కుల సంఘం నాయకులు నిర్వహించారు. మాజీ సర్పంచు కుబిడె మధుకర్ జెండాను ఆవిష్కరించి ర్యాలీ నిర్వహించారు. నాయకులు సత్యనారాయణ, వెంకటేష్, రాజు, రాజన్న, వెంకటేష్ పాల్గొన్నారు.

దండేపల్లి: ఛత్రపతి శివాజీ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో మ్యాదరిపేట నుంచి దండేపల్లి, ముత్యంపేట, కన్నెపల్లి చౌరస్తా వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. శివాజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

ఏసీసీ: జిల్లా కేంద్రంలోని జెడ్పీబాలుర పాఠశాల మైదానంలో శివాజీ జయంతి నిర్వహించారు. ఫిట్‌నెస్ సెంటర్, యోగాష్టమి సభ్యులు శివాజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. శ్రీనాథ్, లక్ష్మణ్, రాజేశ్వర్‌రెడ్డి, వేణు, తదితరులుపాల్గొన్నారు. హిందూవాహిని ఆధ్వర్యంలో లక్ష్మీటాకీస్ చౌరస్తా నుంచి పురవీధుల్లో శోభాయాత్ర నిర్వహించారు. నటేశ్వర్, ప్రదీప్‌చంద్ర, తుల మధుసూదన్‌రావు, మున్నారాజాసిసోడియా, తుల ఆంజనేయులు, బోసు, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

కోటపల్లి: పారుపెల్లిలో శివాజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. యువత, గ్రామస్తులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మండల స్థాయి సైన్స్ పోటీలు

భీమారం, ఫిబ్రవరి 19: జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం భీమారం ఉన్నత పాఠశాలలో మండల స్థాయి సైన్స్ పోటీలను ఆన్‌లైన్‌లో నిర్వహించినట్లు ప్రధానోపాధ్యాయులు విక్రమ్‌కుమార్, సురేష్‌లు తెలిపారు. 8వ తరగతి చదువుతున్న అంకిత, 9వ తరగతి చదువుతున్న ప్రణీతలు జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యారని తెలిపారు.

దండేపల్లి: మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో సైన్స్ టెస్ట్‌ను నిర్వహించారు. కొర్విచెల్మ, వెల్గనూర్‌కు చెందిన కే.అభిలాష్ ఎం.అక్షయ్ ప్రథమ, దండేపల్లి, కొర్విచెల్మకు చెందిన జస్వీత్, సూర్యతేజ ద్వితీయ స్థానంలో నిలిచారు. ఇన్‌చార్జి హెచ్ఎం ఎస్ శ్రీనివాస్ తెలిపారు.

కాసిపేట: జిల్లా పరిషత్ పాఠశాలలో మండల స్థాయి సైన్స్ టాలెంట్ టెస్టు నిర్వహించారు. ధర్మారావుపేట పాఠశాలకు చెందిన కావ్యశ్రీ, రిషిత, తెలంగాణ మోడల్ స్కూల్‌కు చెందిన చంద్రహాసినిలు జిల్లా స్థాయి సైన్స్‌పోటీలకు ఎంపికైనట్లు ఉపాధ్యాయుడు రమణారెడ్డి తెలిపారు.

మోడల్ జడ్పీ సమావేశం

మందమర్రిరూరల్, ఫిబ్రవరి 19: ఆదర్శ పాఠశాలలో సోమవారం మోడల్ జెడ్పీ సమావేశం నిర్వహించారు. విద్యార్థులే అధికారులుగా ఉండి మేడారం జాతరలో ప్లాస్టిక్ వల్ల కలిగే అనర్థాలను వివరించారు. ప్రిన్సిపాల్ జయకృష్ణారెడ్డి , ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సినిమా వార్తల కోసం www.andhrajyothy.comను క్లిక్ చేయండి

A VI ANAND FANTASY
From the Director of

SUPER HIT నేడే చూడండి



సుదర్శన్ 35 ఎంఎం - ఎ/సి ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
11.00,2.15,6.00,9.15

SVC సంగీత 70 - ఆర్.సి.పురం	SVC ఈశ్వర్ 70 - అత్తాపూర్	SVC శివశక్తి 70 ఎంఎం - కాప్రా
11.00,2.30,6.00,9.00	11.00,2.15,6.00,9.15	11.15,2.30,6.15,9.30
SVC శ్రీలక్ష్మి/ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్	రాజధాని డీలక్స్ - దిల్‌సుఖ్‌నగర్	శ్రీసాయిరాం 70 - మల్కాజ్‌గిరి
11.15,2.30,6.15,9.30	11.15,2.15,6.15,9.15	11.15,2.30,6.15,9.45

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్	జీఎస్ఎమ్ - మదీనగూడ	మీరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
10.00,12.30,3.15,5.50,8.30,11.00	10.50,1.50,4.50,7.50,10.50	11.00,2.00,5.00,8.00,11.00
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి	నెక్లెస్ సత్య - కవాడిగూడ	మీరజ్ సినిమాస్ - బాలానగర్
10.25,10.45,1.20,4.15,7.15,10.20	10.30,1.30,7.30,10.30	11.00,2.00,5.00,8.00,11.00
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట	అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్	మీరజ్ సినిమాస్ - చందానగర్
10.50,1.50,4.50,7.50,10.50	10.40,1.40,4.40,7.40,10.40	11.00,2.00,5.00,8.00,11.00
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి	మంజీరా మాల్ - కూకట్‌పల్లి	లక్ష్మీనరసింహ - మియాపూర్
10.05,2.05,5.05,8.05,11.00	10.00,1.10,7.35,10.45	10.20,1.20,7.50,10.50
PVR ఆర్.కె. - బంజారాహిల్స్	సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
10.20,1.20,7.50,10.50	10.00,1.10,7.35,10.45	10.50,1.50,7.50,10.50
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్	మంత్రామాల్ - అత్తాపూర్	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
10.40,1.40,4.40,7.40,10.40	10.00,1.10,4.20,7.30,10.40	10.30,1.30,4.30,7.30,10.30
PVR గలేరియా - పంజాగుట్ట	సుధా - శాలిబండ	మూవీటైమ్ - అమీర్‌పేట
10.30,1.30,5.25,7.50,10.50	10.30,1.40,8.00,11.10	10.30,1.00,4.30,7.00,10.30
PVR ఐకాన్ - హైటెక్‌సిటీ	డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్	ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి
10.10,1.10,4.10,7.10,10.10	10.00,1.10,4.20,7.30,10.40	9.00,11.45,2.30,5.15,8.00,10.45
PVR పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్	ఏషియన్ సత్యం - అమీర్‌పేట్	టివోలి - సికింద్రాబాద్
10.20,1.20,4.20,7.20,10.20	10.40,1.25,4.25,7.20,10.15	11.15,2.00,4.50,7.50,10.40
PVR పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్	ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
10.40,1.40,4.40,7.40,10.40	10.50,1.45,4.40,7.35,10.30	11.00,1.50,4.40,7.30,10.30
PVR ప్రిస్టన్‌మాల్ - గచ్చిబౌలి	సినీ ప్లానెట్ - కొంపల్లి	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
10.50,1.50,4.50,7.50,10.50	10.45,1.40,4.35,7.30,10.25	11.00,2.15,6.00,9.15
PVR అట్రియమ్ - గచ్చిబౌలి	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్	షా షహెన్‌షా - చింతల్
10.50,1.50,4.50,7.50,10.50	10.45,1.40,4.35,7.30,10.25	11.15,2.30,6.15,9.30
PVR ఎస్2 నోమ - మల్లాపూర్	ఏషియన్ రాధిక - కాప్రా	మూవీమ్యాక్స్ - మౌలాలి
11.00,2.00,5.00,8.00,11.00	10.45,1.40,4.35,7.30,10.25	9.30,10.30,12.30,1.30,3.30, 1.30,6.30,7.30,9.30,10.30
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్	జె.పి.సినిమాస్ - చందానగర్
10.40,1.40,4.40,7.40,10.40	10.50,1.45,4.40,7.35,10.30	10.45,1.40,4.35,7.30,10.25
ఎం.పి మాల్ - కాచిగూడ	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి	
10.30,1.30,7.30,10.30	10.50,1.45,4.40,7.35,10.30	

వెంకటరమణ పద్మావతి - కాచిగూడ	గోకుల్ 70 ఎ/సి - ఎర్రగడ్డ	సూపర్ 70 ఎ/సి - బాలాపూర్
11.15,2.30,6.15,9.30	11.15,2.30,6.15,9.30	11.15,2.15,6.15,9.15
ముక్త 35 ఎంఎం ఎ/సి - అబిడ్స్	శ్రీదేవి 70 ఎ/సి - చిలకలగూడ	శ్రీ ప్రేమ 70 ఎ/సి - తుక్కుగూడ
11.30,2.30,6.00,9.15	11.00,2.30,6.00,9.30	11.00,2.00,6.00,9.00
విశ్వనాథ్ ఎ/సి - కూకట్‌పల్లి	శ్రీ కృష్ణ 70 ఎ/సి - ఉప్పల్	స్వప్న 70 ఎ/సి - కాటేదాన్
11.45,2.45,6.45,9.45	11.00,2.15,6.00,9.15	11.00,2.15,6.00,9.15
భ్రమరాంబ ఎ/సి - కూకట్‌పల్లి	మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట	శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట
11.30,2.45,6.30,9.45	11.15,2.30,6.15,9.30	11.00,2.00,6.00,9.00
శ్రీరాములు ఎ/సి - మూసాపేట్	SVసినీస్క్వేర్ 70 - పటాన్‌చెరు	అలంకార్ (ప్రతాప్) - లింగంపల్లి
11.30,2.30,6.30,9.30	11.00,2.00,6.00,9.00	11.00,2.00,6.00,9.00
ప్రశాంత్ ఎ/సి - సికింద్రాబాద్	నర్తకి 70 ఎ/సి - అల్వాల్	సంతోష్ 70 - ఇబ్రహీంపట్నం
11.00,2.00,6.00,9.00	11.30,2.30,6.30,9.30	11.00,2.00,6.00,9.00
తాక్నూరి కాంప్లెక్స్ - ఇ.సి.ఐ.ఎల్	వైజయంతి 70 ఎ/సి - నాచారం	గణేష్ 70 ఎ/సి - శంషాబాద్
11.00,2.00,6.00,9.00	11.00,2.00,6.00,9.00	11.15,2.15,6.00,9.00
సంపూర్ణ 70ఎంఎం - వనస్థలిపురం	సాయిరంగ 70 ఎ/సి - మియాపూర్	ముకుంద్ 70 - మేడ్చల్
11.00,2.00,6.00,9.00	11.00,2.15,6.00,9.15	11.00,2.00,6.00,9.00
భుజంగ 70ఎంఎం - జీడిమెట్ల	BR హైటెక్ - మాదాపూర్	
11.00,2.00,6.00,9.00	11.00,2.15,6.00,9.15	

వరంగల్
రాధిక ఎ/సి - వరంగల్
PVR ఎస్2 - వరంగల్
అమృత 70 - హన్మకొండ
శ్రీదేవి - హన్మకొండ
కృష్ణ - మహబూబాబాద్
దేవి - జనగాం
జయశ్రీ - నర్సంపేట్
ఊర్వశి - భూపాలపల్లి
జయా డీలక్స్ - పరకాల
MRR అశ్విని - తొర్రూరు
లక్ష్మి ఎ/సి - మరిపెడ
తిరుమల ఎ/సి - ములుగు
భవాని ఎ/సి - కాజీపేట్

ఖమ్మం
శ్రీ తిరుమల - ఖమ్మం
పూర్ణ - కొత్తగూడెం
సాయి బాలాజీ - సత్తుపల్లి
సత్యభాస్కర్ - మణుగూరు
కళాంజలి - ఇల్లందు
శాంతి ఎ/సి - మధిర
లక్ష్మీశ్రీనివాస - అశ్వారావుపేట
ఉదయభాస్కర్ - భద్రాచలం

కరీంనగర్
మమత 70 - కరీంనగర్
ప్రతిమ - కరీంనగర్
శ్రీనివాస - కరీంనగర్
శ్రీనివాస - గోదావరిఖని
బాలాజీ - జగిత్యాల
విమల్ ఎ/సి - సిరిసిల్ల
సంగీత ఎ/సి - పెద్దపల్లి
శ్రీరామ సినిమాస్ - హుస్నాబాద్
SR శ్రీనివాస - మంథని
లక్ష్మి 70 ఎ/సి - మెట్‌పల్లి
లక్ష్మి 70 ఎ/సి - కోరుట్ల
అన్నపూర్ణ - హుజూరాబాద్
మురళి డీలక్స్ - జమ్మికుంట
శ్రీరాజరాజేశ్వర - వేములవాడ

నిజామాబాద్
విజయ్ - నిజామాబాద్
గీతా - నిజామాబాద్
వేణుమాల్ - నిజామాబాద్
సినిమాస్ - ఆర్మూరు
వి. శాంతి - కామారెడ్డి
వెంకటేశ్వర - బోధన్
మహేశ్వరి - బాన్సువాడ

మహబూబ్‌నగర్
తిరుమల - మహబూబ్‌నగర్
వెంకటేశ్వర - మహబూబ్‌నగర్
రామకృష్ణ - షాద్‌నగర్
శ్రీరామ 70 - వనపర్తి
మల్టిప్లెక్స్ - గద్వాల్
మనోహర్ 70 - నారాయణపేట
శ్రీ సాయిరాం - అచ్చంపేట
రవి 70 - నాగర్‌కర్నూలు
పరమేశ్వరి - కొత్తకోట
అశోక 70 - కల్వకుర్తి
శివసాయి ఎ/సి - ఐజా
వెంకటేశ్వర - ఆమనగల్
దేవి 70ఎంఎం - జడ్చర్ల
వనయాంబ - ముక్తిహేడు
రాఘవేంద్ర - మక్తల్
వెంకటేశ్వర - కొల్లాపూర్

నల్గొండ
నటరాజ్ - నల్గొండ
వెంకటేశ్వర - మిర్యాలగూడ
మల్టిప్లెక్స్ - మిర్యాలగూడ
సత్య ఎ/సి - సూర్యాపేట
తిరుమల - సూర్యాపేట
GHR కాంప్లెక్స్ - కోదాడ
రఘురామ్ సినిమాస్ - కోదాడ
శ్రీనివాస - కోదాడ
వసుంధర - భువనగిరి
మల్లీశ్వరి - తిరుమలగిరి
వెంకటేశ్వర - నకిరేకల్
సాయిబాబా - హుజూర్‌నగర్
మనోజ్ 70 - దేవరకొండ
అచ్చిరెడ్డి - హాలియా
శ్రీనివాస 70 - చౌటుప్పల్

ఆదిలాబాద్
మహేశ్వరి - ఆదిలాబాద్
జెమిని - మంచిర్యాల
తిరుమల - నిర్మల్
బాలాజీ - బెల్లంపల్లి
మహానంద - లక్సెట్టిపేట

మెదక్
సినీమ్యాక్స్ - మెదక్
వెంకటేశ్వర - సిద్దిపేట
నటరాజ్ - సంగారెడ్డి
జ్యోతి - సదాశివపేట
మోహన్ - జహీరాబాద్
సంతోష్ ఎ/సి - గజ్వేల్

రంగారెడ్డి
శైలజా - వికారాబాద్
శ్రీ తిరుమల - తాండూరు
శ్రీభవాని ఎ/సి - పరిగి
వెంకటేశ్వర - చేవెళ్ళ


రాయచూర్
పూర్ణిమ - రాయచూర్
సురేష్ - రాయచూర్
కనకదుర్గ - గంగావతి
పద్మావతి 70 - కర్గి
కుసుమ చంద్రమౌళేశ్వర - సింధనూర్
అపర్ణ 70ఎంఎం - మాన్వి
లక్ష్మి వెంకటేశ్వర - దేవదుర్గ

ఈనెల 23న బ్రహ్మాండమైన విడుదల



లక్ష్మీకళ సినీప్లెక్స్ - మూసాపేట్
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్
PVR గలేరియా - పంజాగుట్ట
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్
జీఎస్ఎమ్ - మదీనగూడ
సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి
డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్
సినీ ప్లానెట్ - కొంపల్లి
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్
మరియు మీ అభిమాన థియేటర్లలో
CONTACT:9246647336

ఈనెల 23న బ్రహ్మాండమైన విడుదల



ఈనెల 23న బ్రహ్మాండమైన విడుదల



ఈనెల 23న బ్రహ్మాండమైన విడుదల



CONTACT NO: 6309706910

ఈనెల 23న బ్రహ్మాండమైన విడుదల



సంధ్య 35 ఎంఎం - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound


రాజధాని 70 ఎంఎం ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్	భ్రమరాంబ 70 ఎంఎం ఎ/సి- కూకట్‌పల్లి

తాక్నూరి కాంప్లెక్స్ - ఇ.సి.ఐ.ఎల్	సుష్మ 70 ఎ/సి - వనస్థలిపురం	BR హైటెక్ - మాదాపూర్

ఏషియన్ సత్యం - అమీర్‌పేట్	PVR గలేరియా - పంజాగుట్ట	మూవీటైమ్ - అమీర్‌పేట	ఏషియన్ రాధిక - కాప్రా
ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్	PVR ఐకాన్ - హైటెక్‌సిటీ	ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్
AMB ఎ.ఎం.బి. - గచ్చిబౌలి	PVR పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్	స్కైమాల్ - సనత్‌నగర్	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
INOX జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్	PVR పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్	మంజీరామాల్ - కూకట్‌పల్లి	జె.పి.సినిమాస్ - చందానగర్
INOX ఎం.పి మాల్ - కాచిగూడ	PVR ప్రిస్టన్‌మాల్ - గచ్చిబౌలి	సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి
INOX జీఎస్ఎమ్ - మదీనగూడ	PVR అట్రియమ్ - గచ్చిబౌలి	మంత్రామాల్- అత్తాపూర్	లక్ష్మీకళ సినీప్లెక్స్ - మూసాపేట్
INOX నెక్లెస్ సత్య - కవాడిగూడ	PVR ఎస్2 నోమ - మల్లాపూర్	సుధా - శాలిబండ	ఏసియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం
INOX అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్	మీరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్	డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్	ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట	మీరజ్ సినిమాస్ - బాలానగర్	టివోలి - సికింద్రాబాద్	షా షహెన్‌షా - చింతల్
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి	మీరజ్ సినిమాస్ - చందానగర్	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
PVR ఆర్.కె. - బంజారాహిల్స్	లక్ష్మీనరసింహ - మియాపూర్	సినీ ప్లానెట్ - కొంపల్లి	వెంకటరమణపద్మావతి - కాచిగూడ
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్	మూవీమ్యాక్స్ - మౌలాలి
			మరియు మీ అభిమాన థియేటర్లలో

GEETHA FILM DISTRIBUTORS

ఈనెల 23న బ్రహ్మాండమైన విడుదల




దేవి 70 ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

మల్లిఖార్జున 70 - కూకట్‌పల్లి	మెగా 70 - దిల్‌సుఖ్‌నగర్	మహాలక్ష్మి 70 ఎంఎం -కొత్తపేట	శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట

ఏసియన్ సత్యం - అమీర్‌పేట్	PVR గలేరియా - పంజాగుట్ట	ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్
ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్	PVR ఐకాన్ - హైటెక్‌సిటీ	స్కైమాల్ - సనత్‌నగర్	జె.పి.సినిమాస్ - చందానగర్
AMB ఎ.ఎం.బి. - గచ్చిబౌలి	PVR పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్	మంజీరామాల్ - కూకట్‌పల్లి	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి
INOX జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్	PVR పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్	సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి	లక్ష్మీకళ సినీప్లెక్స్ - మూసాపేట్
INOX ఎం.పి మాల్ - కాచిగూడ	PVR ప్రిస్టన్‌మాల్ - గచ్చిబౌలి	మంత్రామాల్- అత్తాపూర్	ఏసియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం
INOX జీఎస్ఎమ్ - మదీనగూడ	PVR ఎస్2 నోమ - మల్లాపూర్	టివోలి - సికింద్రాబాద్	ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్
INOX నెక్లెస్ సత్య - కవాడిగూడ	మీరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్	షా షహెన్‌షా - చింతల్
INOX అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్	లక్ష్మీనరసింహ - మియాపూర్	సినీ ప్లానెట్ - కొంపల్లి	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్	వెంకటరమణపద్మావతి - కాచిగూడ
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్	మూవీటైమ్ - అమీర్‌పేట	ఏషియన్ రాధిక - కాప్రా	మూవీమ్యాక్స్ - మౌలాలి
			మరియు మీ అభిమాన థియేటర్లలో


SRI VIJAYA FILMS

ఈనెల 23న బ్రహ్మాండమైన విడుదల



శాంతి 70 ఎంఎం - నారాయణగూడ

ఈనెల 23న బ్రహ్మాండమైన విడుదల



సప్తగిరి 70 ఎంఎం - ఎ/సి, ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్


జయశంకర్ వర్సిటీ వీసీ పదవికి గట్టి పోటీ!

» 28 మంది దరఖాస్తు.. వడపోత తర్వాత ఎంపిక

హైదరాబాద్, ఫిబ్రవరి 19 (ఆంధ్రజ్యోతి): ఆచార్య జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం వైస్‌ఛాన్స్‌లర్ పదవికి గట్టి పోటీ నెలకొంది. ఏకంగా 28 మంది దరఖాస్తు చేసినట్లు సమాచారం. వీసీ పోస్టు కోసం ఈ నెల రెండో తేదీన రాష్ట్ర ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేయగా దరఖాస్తులకు సోమవారంతో గడువు ముగిసింది. 28 మంది దరఖాస్తు చేసినా... ప్రధాన పోటీ నలుగురైదుగురి మధ్యే ఉంటుందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. వర్సిటీలో పరిశోధన విభాగం డైరెక్టర్(డీఆర్)గా పనిచేసి ఇటీవల పదవీ విరమణ చేసిన ఆర్. జగదీశ్వర్ పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. జగదీశ్వర్‌ది కొడంగల్ నియోజకవర్గంలోని కోస్గి మండలం. ఐదేళ్లు డీఆర్‌గా పనిచేసిన అనుభవం ఉండటంతో వీసీ రేసులో ముందు వరుసలో ఉన్నారు. సీనియర్ ప్రొఫెసర్ ఎం.గోవర్ధన్ పేరు కూడా ప్రముఖంగా వినిపిస్తోంది. రాష్ట్ర వ్యవసాయశాఖ కార్యదర్శి రఘునందన్‌రావు నేతృత్వంలోని స్క్రీనింగ్ కమిటీ దరఖాస్తులను పరిశీలించి.. ముగ్గురి పేర్లతో షార్ట్‌లిస్టు తయారుచేసి సీఎంకు పంపించనుంది. చివరిగా వీసీ నియామకాన్ని గవర్నర్ ఫైనల్ చేస్తారు. మొత్తం మీద వర్సిటీ వీసీ నియామకం పారదర్శకంగా నిర్వహించే అవకాశాలు కనిపిస్తున్నాయి.

ట్రైకార్ సబ్సిడీ స్వాహా!

(మొదటిపేజీ తరువాయి)



ములుగు జిల్లా తాడ్వాయి మండలం కొడిశాల జేఎల్ గ్రూపు చెక్‌పై ఏటూరునాగారం ఐటీడీఏ పీవో సంతకం

సుమారు రూ.130 కోట్ల నిధులు కేటాయించగా.. అందులో రూ.40 కోట్లకు పైగా సబ్సిడీ నిధులు స్వాహా అయినట్లు సమాచారం. ఈ పథకం కింద.. గిరిజన సహకార ఆర్థిక సంస్థ(ట్రైకార్) ద్వారా ఒక్కొక్క యూనిట్‌కు రూ.10 లక్షల నుంచి రూ.40లక్షల దాకా ఇస్తారు. యూనిట్ ఏర్పాటుకు అయ్యే మొత్తంలో 10 శాతాన్ని.. లబ్ధిదారులు తమ వాటా ధనంగా తొలుత ఏదైనా జాతీయ బ్యాంకులో జమచేయాల్సి ఉంటుంది. ప్రభుత్వం 60 శాతం సబ్సిడీ ఇస్తుంది. మిగిలిన 30 శాతాన్ని బ్యాంకులు రుణం రూపంలో ఇస్తాయి. రుణానికి అర్హులైన వ్యక్తులు లేదా జేఎల్ గ్రూపులు సమీప జాతీయ బ్యాంకులో ఖాతా తెరిచి, తమ వాటా 10 శాతం అందులో డిపాజిట్ చేయాల్సి ఉంటుంది. ఆ తరువాత రెండుమూడు దశల్లో బ్యాంకు.. సదరు యూనిట్‌కు సామగ్రి అందించే సంస్థల పేరు మీద మాత్రమే చెక్కులు అందించాల్సి ఉంటుంది. ప్రభుత్వ రాయితీ 60 శాతం. ఇదీ పథకం స్వరూపం. దీని కింద.. తెలంగాణలోని ములుగు జిల్లా ఏటూరునాగారం ఐటీడీఏ, భద్రాద్రికొత్తగూడెం జిల్లా భద్రాచలం ఐటీడీఏ, ఆదిలాబాద్ జిల్లా ఉట్నూరు ఐటీడీఏల ద్వారా 2020-22లో సుమారు రూ.130కోట్లకు పైగా రుణాలు మంజూరు కాగా.. రూ.62 కోట్ల సబ్సిడీ నిధులు విడుదల చేసినట్లు సమాచారం.

పక్కదారి ఇలా..

నిబంధనల ప్రకారం.. బ్యాంకులు గిరిజన సంక్షేమ శాఖ నుంచి ఐటీడీఏ పీవోల ప్రత్యేక ఖాతాలకు సబ్సిడీ మొత్తాన్ని జమ చేస్తాయి. ఐటీడీఏ పీవోలు.. ఎంపికైన లబ్ధిదారుల ఖాతాకు సబ్సిడీని జమ చేయాలి. కానీ, బ్యాంకు ఇచ్చే 30శాతం రుణంతో సంబంధం లేకుండా కేవలం సబ్సిడీ డబ్బులతో యూనిట్లకు కావాల్సిన సామగ్రిని లబ్ధిదారులకు ఐటీడీఏ అధికారులే అంటగడుతున్నారు. చాలా చోట్ల పాత సామగ్రిని ఇచ్చి, లబ్ధిదారులతో సంతకాలు చేయించుకుని వెళ్తున్నారు. సరైన సామగ్రి లేక తర్వాత ఆ యూనిట్లు మూలనపడుతున్నాయి. ఉదాహరణకు.. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని ఏటూరునాగారం ఐటీడీఏ పరిధిలోని కొత్తగూడలో శ్రీముసలమ్మ ట్రైబల్ జేఎల్ గ్రూపునకు దాల్ మిల్ యూనిట్ కోసం రూ.40లక్షలు మంజూరయ్యాయి. స్థానిక ఇండియన్ బ్యాంకులో ఖాతా తెరిచి తమ వాటాధనం 10 శాతం (రూ.4 లక్షలు) జమ చేశారు. నిబంధనల ప్రకారం దాల్ మిల్ యంత్రాల కొనుగోలు డబ్బులను బ్యాంకు ద్వారా చెల్లించాలి. కానీ, ఆ యంత్రాలను ఓ మధ్యవర్తి ద్వారా ఐటీడీఏ అధికారులే కొనుగోలు చేసి తూతూమంత్రంగా మిల్లును ఏర్పాటు చేశారు. సుమారు రూ.8 లక్షల వరకూ ఖర్చు చేసినట్లు లెక్కలు చూపారు. ట్రయల్ రన్ పేరుతో ఆ యూనిట్‌ను మూడు రోజులు నడిపించిన సభ్యులు.. ముడి సరుకులు లేకపోవటంతో పాటు ఇంకా రావాల్సిన ఇతర యంత్రాలు లేక మిల్లును మూసేశారు. నాలుగేళ్లుగా ఆ దాల్ మిల్ నడవటం లేదు. మిగతా సబ్సిడీ సొమ్ము ఏమైందో ఎవరికీ తెలియదు. కాగా, గ్రూపు వాటాధనంగా బ్యాంకులో ఉన్న రూ.4 లక్షల్లో రూ.2.50 లక్షలు యూనిట్ కోసం ఇచ్చిన బంగ్లా మరమ్మతుల కోసమని కాంట్రాక్టర్ రంజిత్‌కు ఐటీడీఏ ఏపీవో ఆదేశాలతో ఇచ్చినట్లు గ్రూపు సభ్యులు 'ఆంధ్రజ్యోతి'కి చెప్పారు. ఇప్పటి వరకు ఆ డబ్బులు తిరిగివ్వలేదు. అలాగే.. భద్రాచలం ఐటీడీఏ పరిధిలోని పాల్వంచ మండలం ముల్కలపల్లి గ్రామానికి చెందిన గిరిజనులకు శ్రీరాయకపోడు ట్రైబల్ ఆర్ట్స్ అండ్ క్రాఫ్ట్ ఎంఎస్ఎంఈ గ్రూపునకు కళాకృతుల తయారీ కోసం రూ.32.15 లక్షల రుణం మంజూరైంది. ఈ గ్రూపునకు సంబంధించిన 10శాతం వాటా ధనాన్ని (రూ.3.22 లక్షలు) బ్యాంకులో కాకుండా.. ఫోన్‌పే ద్వారా ఒక అధికారి తన వ్యక్తిగత ఖాతాలో జమ చేయించుకున్నారు. భద్రాచలంలోని పాత ఎన్ఆర్‌సీ భవనంలో యూనిట్ ప్రారంభానికి ఏర్పాట్లు చేశారు. అనంతరం ఐటీడీఏ అధికారులు ఈ యూనిట్ ఖాతాలో రెండు విడతల్లో రూ.5.50లక్షలు జమ చేశారు. అందులో నుంచి భవన మరమ్మతులు, సున్నం కోసమని రూ.4.50లక్షలు వాడేసుకున్నారు. ఆ కాంట్రాక్టును కూడా.. సదరు అధికారి తన దగ్గరి బంధువుకే సమర్పించేసుకున్నారు. రూ.1.50లక్షలతో కొంత సామగ్రి తీసుకొచ్చి ఆ భవనంలో ఉంచారు. ఈ యూనిట్‌కు రావాల్సిన సబ్సిడీ రూ.19.29 లక్షలు. అయితే కేవలం రూ.6 లక్షలే లెక్క చూపిస్తున్నారు. మిగతా రూ.13.29లక్షల సబ్సిడీ ఎవరి ఖాతాలోకి వెళ్లిందనేది చర్చనీయాంశంగా మారింది. బ్యాంకుతో సంబంధం లేకుండా సబ్సిడీ నిధులను వాడటం నిబంధనలకు విరుద్ధం. శాఖ అంతర్గత ఆడిట్‌లో ఈ విషయం వెలుగులోకి వచ్చినా పై అధికారుల దృష్టికి వెళ్లకుండా ఐటీడీఏ స్థాయిలోనే 'మేనేజ్' చేశారనే ప్రచారం జరుగుతోంది. ఇందులో ఎస్‌వోగా విధులు నిర్వహిస్తున్న ఓ అధికారి కీలక పాత్ర పోషించినట్లు సమాచారం. ప్రస్తుతం ఆ కళాకృతుల తయారీ కేంద్రం కళతప్పింది.

మూడో ఉదాహరణ..

మహబూబాబాద్ జిల్లా గార్లలో శ్రీసారలమ్మ జేఎల్ గ్రూపునకు సిమెంట్ ఇటుకల తయారీ కేంద్రానికి రూ.25లక్షల రుణం మంజూరైంది. గార్లలోని ఎస్‌బీఐలో ఖాతా తెరిచి తమ వాటాధనం రూ.2.50 లక్షలు జమచేశారు. ఇక్కడ బ్యాంకు లోన్ రూ.7.50 లక్షలతో సంబంధం లేకుండానే డీఆర్‌డీఏలో పని చేసే ఓ అధికారి ఐటీడీఏ అధికారులతో కలిసి యూనిట్ ప్రారంభిస్తున్నామని చెప్పి, రూ.5లక్షల సబ్సిడీని బ్యాంకు ఖాతాలో జమ చేయించారు. ఇందులో నుంచి రూ.3లక్షలు పి.శ్రీనివాస్ అనే వ్యక్తి ఖాతాకు బదిలీ అయ్యాయి. మిగతా రూ.2లక్షలు జేఎల్ గ్రూపు డ్రా చేసుకున్నట్టుగా బ్యాంకు రికార్డులున్నాయి. ఈ పథకం కింద ఖాతా తెరిచిన తరువాత యూనిట్‌కు అవసరమైన సామగ్రి కొనుగోలు చేసిన కంపెనీకే పేమెంట్లు చేయాలి. వ్యక్తిగతంగా వాడుకోవడానికి వీలులేదు. అయితే పి.శ్రీనివాస్ ఎవరు.. ఆయనకు ఎందుకు జమ చేశారనేది చర్చనీయాంశంగా మారింది. అంతేకాకుండా విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ కోసమని రూ.3.80లక్షలు ఎన్‌పీడీసీఎల్‌కు డీడీ రూపంలో చెల్లించారు. బ్రిక్స్ యూనిట్ కోసం ప్రత్యేకంగా ఇంత పెద్ద ట్రాన్స్‌ఫార్మర్ ఎందుకనేది సమాధానం లేని ప్రశ్న. బయ్యారంలో కూడా సిమెంట్ ఇటుకల యూనిట్‌లో ఇలాంటి పరిస్థితే నెలకొంది. భద్రాచలం ఐటీడీఏ పరిధిలో అశ్వారావుపేట, దమ్మపేటలో కొండరెడ్లకు మంజూరైన యూనిట్లు, భద్రాచలం, దుమ్ముగూడెం మండలాల్లోని కోయలకు మంజూరైన యూనిట్లలో సబ్సిడీ వారికి తెలియకుండా గిరిజన సంక్షేమశాఖ అధికారులు స్వాహా చేసినట్టు సమాచారం. ములుగు జిల్లా తాడ్వాయి మండలం కొడిశల, లింగాల, ములుగు మండలం జంగాలపల్లి, కొత్తగూడ మండలం దొరవారి వేంపల్లి, పొగులపల్లి గ్రామాల్లోని జేఎల్ గ్రూపులకు మంజూరైన నిధులూ దారి తప్పినట్టు తెలుస్తోంది. ఇలా రాష్ట్రవ్యాప్తంగా మూడేళ్లలో రూ.40కోట్లకు పైగా సబ్సిడీ నిధులు ఐటీడీఏ, గిరిజన సంక్షేమశాఖ అధికారులు పక్కదారి పట్టించారని సమాచారం.

పీవోలకు చెక్ పవర్!

ప్రభుత్వ పథకాల కోసం ఏర్పాటు చేసుకునే లబ్ధిదారుల గ్రూపులో అధ్యక్ష, కార్యదర్శులకు చెక్‌పవర్ ఉంటుంది. ఆ ఇద్దరి పేరిటే బ్యాంకులో ఖాతా తెరుస్తారు. అయితే ఈ పథకంలో మాత్రం ఐటీడీఏ పీవోలు కూడా తమ పవర్ చూపిస్తున్నారు. ఏటూరునాగారం ఐటీడీఏ పీవో.. లబ్ధిదారులతో పాటు తనకు కూడా చెక్ పవర్ ఇవ్వాలని బ్యాంకులకు లేఖలు రాయడమే కాకుండా, చెక్కులపై సంతకాలు చేసేస్తున్నారు. దీంతో ఇతర ఐటీడీఏ పీవోలకు కూడా ఆశ పుట్టి జేఎల్ గ్రూపుల్లో తమకు కూడా జాయింట్ చెక్ పవర్ ఇవ్వాలని బ్యాంకులకు లేఖలు వ్రాసి సాధించుకున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

రూ.2.50లక్షలు తీసుకున్నరు



మేం పెట్టిన దాల్ మిల్ నాలుగేళ్లుగా మూత పడింది. బ్యాంకు నుంచి లోన్ ఇవ్వలేదు. సబ్సిడీ కూడా రాలేదు. మిషన్లు ఐటీడీఏ వాళ్లే ఇచ్చిండ్లు. మూడు రోజులు ట్రయల్ నడిపినం. ముడిసరుకు లేకపోవటంతో బంద్ జేసినం. మా వాటా కింద బ్యాంకుల జమ చేసిన రూ.5 లక్షల నుంచి కాంట్రాక్టర్ రంజిత్‌కు రూ.2.50 లక్షలు ఇచ్చినం. ఐటీడీఏ ఏపీవోతోపాటు మరో ఇద్దరు అధికారులు కాంట్రాక్టర్‌కు ఆ పైసలు ఇవ్వాలని చెప్పారు. మిల్ నడిపే రూమ్‌ను ఏదో రిపేర్ చేస్తామని తీసుకున్నారు. మళ్లీ ఇస్తామని చెప్పి నాలుగేళ్లవుతున్నా మా డబ్బులు ఇవ్వలేదు. సబ్సిడీ రావటం లేదు. దాల్ మిల్ నడవటం లేదు. మేం అన్ని రకాలుగా నష్టపోయాం.

- భూపతి శ్యామల,
కొత్తగూడ, జేఎల్ గ్రూపు అధ్యక్షురాలు

చక్రం తిప్పింది ఆయనే!

గిరిజన సంక్షేమశాఖ ప్రధాన కార్యాలయంలోని ఓ ఔట్‌సోర్సింగ్ ఉద్యోగే ఈ మొత్తం దందాలో కీలక పాత్ర పోషించారని సమాచారం. ఆ 'లక్ష్మీ'పుత్రుడు తనకు తానే రాష్ట్రంలో ఈ మిషన్ మేనేజర్‌గా చెప్పుకొంటూ సబ్సిడీ నిధులను అవినీతి అధికారులకు 'ప్రసాదం'లా పంచారనే చర్చ గిరిజన శాఖలో జరుగుతోంది. శాఖలోని ప్రధాన అధికారుల నుంచి ఐటీడీఏలోని కింది స్థాయి అధికారి వరకూ అందరినీ ఆయన వాటాలతో మేనేజ్ చేస్తున్నట్టు సమాచారం. గత ప్రభుత్వ హయంలో గిరిజనశాఖ మంత్రి సమీప బంధువు కూడా ఒకరు ఈ సబ్సిడీ స్వాహాపర్వంలో కీలకంగా ఉన్నట్లుగా సమాచారం. ఈ అక్రమార్కుల భరతం పట్టేందుకు ప్రభుత్వం ప్రత్యేకంగా విచారణ జరిపించాలని గిరిజనులు డిమాండ్ చేస్తున్నారు.

హకీంపేట స్పోర్ట్స్ స్కూల్ మాజీ ఓఎస్డీ
హరికృష్ణ సస్పెన్షన్ ఉత్తర్వులు కొట్టివేత

» సస్పెన్షన్‌పై హైకోర్టుకు వెళ్లిన మాజీ ఓఎస్డీ

» కాంపిటెంట్ అథారిటీ జారీ చేయలేదంటూ సస్పెన్షన్ ఉత్తర్వుల కొట్టివేత

హైదరాబాద్, ఫిబ్రవరి 19 (ఆంధ్రజ్యోతి): సస్పెన్షన్‌కు గురైన హకీంపేట స్పోర్ట్స్ పాఠశాల మాజీ ఓఎస్డీ టి.హరికృష్ణకు హైకోర్టులో ఊరట లభించింది. కాంపిటెంట్ అథారిటీ మాత్రమే జారీ చేయాలంటూ ఆయన సస్పెన్షన్ ఉత్తర్వులను ధర్మాసనం కొట్టివేసింది. హరికృష్ణపై వచ్చిన ఆరోపణల నేపథ్యంలో ఆయనను విధుల్లోంచి తొలగిస్తూ అప్పటి స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ వీసీ అండ్ ఎండీ ఉత్తర్వులు జారీ చేశారు. ఎలాంటి ఫిర్యాదు, విచారణ లేకుండా సస్పెండ్ చేయడం చెల్లదని, ఆధారాలు లేకపోయినా అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వంలోని యువజన వ్యవహారాలు, టూరిజం, సాంస్కృతిక శాఖ మంత్రి శ్రీనివాస్ గౌడ్ ఆదేశాల మేరకు సస్పెండ్ చేశారని, ఈ ఉత్తర్వులు చెల్లవని హరికృష్ణ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై జస్టిస్ పుల్ల కార్తీక్ ధర్మాసనం విచారణ చేపట్టింది. పిటిషనర్ పశు సంవర్ధక శాఖలో వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్‌గా నియమితులయ్యారని, 2020లో హకీంపేట స్పోర్ట్స్ పాఠశాలకు ఓఎస్డీగా డిప్యూటేషన్‌పై వెళ్లారని ఆయన తరఫు న్యాయవాది పేర్కొన్నారు. ఎలాంటి ఆధారాలు, కారణాలు లేకుండా, అధికార పరిధికి విరుద్ధంగా కేవలం ఆరోపణలు వచ్చాయని పేర్కొంటూ మంత్రి శ్రీనివాస్ గౌడ్ ఆదేశాల మేరకు సస్పెండ్ చేసినట్లు తెలిపారు. పిటిషనర్ డిప్యూటేషన్‌పై క్రీడా శాఖకు వెళ్లారని, సరైన కారణాలు, విషయ తీవ్రత ఉన్నా కాంపిటెంట్ అథారిటీ మాత్రమే సస్పెన్షన్ ఉత్తర్వులు జారీ చేయగలరని వ్యాఖ్యానించింది. ఈ కేసులో పశు సంవర్ధక శాఖ ముఖ్య కార్యదర్శి అపాయింటింగ్ అథారిటీ అని.. ఇప్పటి వరకు ఎలాంటి చార్జి మెమో జారీ చేయలేదని గుర్తు చేసింది. రాష్ట్ర పశుసంవర్ధక శాఖ సర్వీస్ రూల్స్‌కు విరుద్ధంగా ఉన్నందున సదరు సస్పెన్షన్ ఉత్తర్వులను కొట్టి వేస్తున్నట్లు తుది తీర్పు జారీ చేసింది.

కుట్ర చేసి, ఇరికించి సస్పెండ్ చేశారు

» కవిత, శ్రీనివాస్ గౌడ్ స్వార్థానికి నన్ను బలి చేశారు

» మాజీ సీఎం పేషీలోని భూపాల్‌రెడ్డికి మసాజ్ చేసే వ్యక్తి కుమారుడికి సీటు ఇవ్వలేదని నాపై కుట్ర

» హకీంపేట స్పోర్ట్స్ స్కూల్ మాజీ ఓఎస్డీ హరికృష్ణ ప్రకటన

హైదరాబాద్, ఫిబ్రవరి 19 (ఆంధ్రజ్యోతి): గత ప్రభుత్వంలోని పెద్దల ఒత్తిళ్లకు తలొగ్గలేదన్న కారణంగానే తనను కుట్రపూరితంగా ఇరికించి.. సస్పెండ్ చేశారని హకీంపేట క్రీడా పాఠశాల మాజీ ఓఎస్డీ హరికృష్ణ తెలిపారు. తనపై వచ్చిన ఆరోపణల్లో నిజానిజాలను తెలుసుకోకుండా అహంకారంతో ఎమ్మెల్సీ కవిత ట్వీట్ చేశారని, పైవారి మన్ననల కోసం మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ తనను బలి చేశారని ఆరోపించారు. గత ఏడాది హకీంపేట స్పోర్ట్స్ స్కూల్‌లో జరిగిన ఒక ఘటనకు సంబంధించి తనపై నమోదైన కేసు విషయంలో ప్రభుత్వం విధించిన సస్పెన్షన్‌ను హైకోర్టు కొట్టివేస్తూ తీర్పు ఇచ్చిందని పేర్కొంటూ సోమవారం మీడియాకు ఒక ప్రకటన విడుదల చేశారు. సీట్ల కేటాయింపు విషయంలో గతంలో స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్‌గా ఉన్న ఆంజనేయగౌడ్, ఆయన పీఏ (రిటైర్డ్) నర్సయ్య, శాట్స్ మాజీ చైర్మన్ వెంకటేశ్వర్ రెడ్డి తనను ఒత్తిడికి గురి చేశారని, అప్పటి సీఎం కేసీఆర్ పేషీలోని భూపాల్‌రెడ్డికి రోజూ మసాజ్ చేసే వ్యక్తి కుమారుడికి సీటు ఇవ్వలేదన్న కారణంగా అందరూ కలిసి తనను బలి పశువును చేశారని తెలిపారు. తనను సస్పెండ్ చేసిన రోజే ఆ స్థానంలో వెలమ సామాజిక వర్గానికి చెందిన ఒక కాంట్రాక్ట్ ఉద్యోగిని నియమించారని, నిజానికి అది రాష్ట్రస్థాయి పోస్టు అని, దానిలో కాంట్రాక్ట్ ఉద్యోగిని నియమించకూడదన్న నిబంధనలు ఉన్నాయని వివరించారు. అయినా వాటిని పట్టించుకోలేదని పేర్కొన్నారు. విచారణ సమయంలో అప్పటి ప్రిన్సిపల్ సెక్రటరీ, శాట్స్ మేనేజర్‌లకు అడ్మినిస్ట్రేటివ్ స్వేచ్ఛను ఇచ్చి ఉంటే వారు సమగ్రమైన విచారణ జరిపే వారని, తద్వారా తనకు న్యాయం జరిగేదని తెలిపారు. గత ప్రభుత్వంలో పైవాళ్లు ఏది చెబితే దానినే వేదం అన్నట్టుగా వ్యవహరించేవారని ఆరోపించారు. తనపై ఆరోపణ వచ్చిన రోజు ఉదయం 9 గంటలకే ప్రెస్‌మీట్ పెట్టి మరీ తనను సస్పెండ్ చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ఎవరిపైన అయినా ఫిర్యాదు కానీ అనుమానం కానీ వస్తే ముందు చర్యలు తీసుకుని, ఆ తరువాత విచారణ చేస్తామని గత ప్రభుత్వం చెప్పిందని, అదే సరైన విధానమైతే.. ఇప్పుడు ఎవరైనా తప్పులు చేసినట్టు ప్రభుత్వం దృష్టికి వస్తే ముందుగా చర్యలు తీసుకుని, ఆ తర్వాత విచారణ చేయించాలని సీఎం రేవంత్‌ను కోరారు. తన కుటుంబ గౌరవ మర్యాదలను నాశనం చేసిన వారందరిపై కఠిన చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు.

కాళేశ్వరం ఒప్పందాలు బయటపెట్టాలన్న పిటిషనర్‌కు హైకోర్టు అక్షింతలు

» చట్టం, ప్రజా ప్రయోజన వ్యాజ్యం రూల్స్ చదువుకొని రావాలని చురకలు

హైదరాబాద్, ఫిబ్రవరి 19 (ఆంధ్రజ్యోతి): కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించి ఎన్ని ఒప్పందాలు జరిగాయో వాటన్నిటినీ బయటపెట్టడంతోపాటు పూర్తి వివరాలను కోర్టు ఎదుట ఉంచాలంటూ ప్రజా ప్రయోజన వ్యాజ్యం దాఖలు చేసిన పిటిషనర్‌పై హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. అసలు మీకు పిల్ రూల్స్ తెలుసా!? అని మండిపడింది. గత ఏడాది నవంబర్ 16న సికింద్రాబాద్‌కు చెందిన మధుగంటి విశ్వనాథ్‌రెడ్డి ఈ పిటిషన్ దాఖలు చేశారు. సోమవారం ఈ పిటిషన్‌పై చీఫ్ జస్టిస్ అలోక్ అరాధే, జస్టిస్ జూకంటి అనిల్‌కుమార్ ధర్మాసనం విచారణ చేపట్టింది. పిటిషనర్ తరఫున న్యాయవాది నందిత గుహ వాదనలు వినిపించడానికి సిద్ధమవగా ధర్మాసనం జోక్యం చేసుకుంది. "పిటిషనర్‌ను సీనియర్ న్యాయవాది అని పేర్కొన్నారు. హైకోర్టు గుర్తించకుండా సీనియర్ న్యాయవాది అని ఎలా సంబోధిస్తారు? చట్టం, ప్రొసీజర్ తెలియకుండానే ఇక్కడికి వచ్చారా? ఇలాంటి పిటిషన్లు ఎందుకు వేస్తారో తెలుసు. ఆ తర్వాత ఎక్కడెక్కడ చర్చలు జరుపుతారో తెలుసు. హైకోర్టు లైబ్రరీలో కూర్చొని పిల్ రూల్స్, చట్టం చదువుకోండి. ఆ తర్వాత ఈ అంశాలపై పిల్ వేయవచ్చా? లేదా? అనేది మీకే అర్థమవుతుంది. పబ్లిక్ ఇంట్రెస్ట్ లిటిగేషన్ అంటే అంత ఆషామాషీ వ్యవహారం కాదు" అంటూ తలంటింది. పిటిషన్లో మార్పులు చేసి రావాలంటూ తదుపరి విచారణను రెండు వారాలకు వాయిదా వేసింది.

గ్రామసభ కోరం రూల్స్ సవరణపై పిటిషన్

హైదరాబాద్, ఫిబ్రవరి 19 (ఆంధ్రజ్యోతి): గ్రామసభ నిర్వహణకు ఉండాల్సిన 'కోరం' నిబంధనలు సవరిస్తూ జారీ చేసిన జీవో 54 చెల్లదని పేర్కొంటూ ఆదేశాలు ఇవ్వాలని హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. లంబాడా హక్కుల పోరాట సమితి నాయకుడు దేవానాయక్ దీనిని దాఖలు చేశారు. గ్రామసభ నిర్వహణకు మూడో వంతు హాజరైతేనే కోరం ఉన్నట్లని, అందులో సగం ఎస్టీలు ఉండాలనే నిబంధనలను సవరించారని, ఇది పెసా చట్టంతోపాటు గిరిజన ప్రాంతాల్లోని ప్రజల హక్కులకు విరుద్ధమని పేర్కొన్నారు. దీనిపై విచారణ చేపట్టిన ధర్మాసనం.. వివరణ ఇవ్వాలని ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసింది.

బీఆర్ఎస్ సెక్యులర్ పార్టీ.. బీజేపీతో పొత్తు పెట్టుకోదు: బాల్క సుమన్

హైదరాబాద్, ఫిబ్రవరి 19 (ఆంధ్రజ్యోతి): బీఆర్ఎస్ సెక్యులర్ పార్టీ అని, తమ పార్టీ అధినేత కేసీఆర్ సెక్యులర్ నాయకుడని ఆ పార్టీ మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ అన్నారు. తమ పార్టీ బీజేపీతో పొత్తు పెట్టుకునే ప్రసక్తేలేదని చెప్పారు. సోమవారం తెలంగాణ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ బీజేపీతో పొత్తు పెట్టుకుంటామని తాము ఎక్కడా చెప్పలేదని, ఎవరినీ అడగలేదన్నారు. ఆ పార్టీ అధ్యక్షుడు కిషన్‌రెడ్డి, ఇతర నాయకులు బీఆర్ఎస్‌తో పొత్తు పెట్టుకునే ప్రసక్తేలేదనడం తగదని చెప్పారు. ఈ విషయంలో బీజేపీ నాయకులు మీడియాకు లీక్ లిస్తున్నారని, పత్రికల్లో రాయిస్తున్నారని అన్నారు. 15 రోజుల్లో నలుగురు గురుకుల విద్యార్థినులు ఆత్మహత్య చేసుకున్నారని, దీన్ని పట్టించుకోకుండా రాష్ట్రంలో సమస్యలే లేనట్లు సీఎం రేవంత్‌రెడ్డి ఢిల్లీకి చక్కర్లు కొడుతున్నారని, కాంగ్రెస్ హైకమాండ్‌కు డబ్బు సంచులు మోస్తున్నారని ఆరోపించారు.

వైటీపీపీ వద్ద ప్రజాభిప్రాయ సేకరణ నేడు

నల్లగొండ, ఫిబ్రవరి 19 (ఆంధ్రజ్యోతి): నల్లగొండ జిల్లా దామరచర్ల మండలం వీర్లపాలెంలో తెలంగాణ సర్కారు నిర్మిస్తున్న యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ (వైటీపీపీ) వద్ద మంగళవారం ప్రజాభిప్రాయ సేకరణ జరగనుంది. ఇందులో ప్రజల నుంచి సానుకూలత వస్తేనే ప్లాంట్‌కు కేంద్ర పర్యావరణ శాఖ అన్ని అనుమతులు జారీ చేస్తుందని, అప్పుడే ప్లాంట్ నుంచి అధికారికంగా విద్యుదుత్పత్తికి మార్గం సుగమమవుతుందని జెన్‌కో అధికారులు తెలిపారు. ప్లాంట్‌లో ఉద్యోగాలు కల్పిస్తామని ఇచ్చిన హామీని అమలు చేయాలని, ఇళ్లు కోల్పోయిన గిరిజనులకు వెంటనే ఇళ్లు నిర్మించి ఇవ్వాలని, కొంతమందికి పరిహారాలు అందలేదని, వాటన్నింటినిపై తేల్చాలని నిలదీసేందుకు భూ నిర్వాసితులు సిద్ధమవుతున్నారు.

825 శాతం పెరిగిన ఆక్సిజన్ బెడ్స్

» దేశవ్యాప్తంగా సర్కారు ఆస్పత్రుల్లో ప్రస్తుతం 5.15 లక్షల బెడ్లు

హైదరాబాద్, ఫిబ్రవరి 19 (ఆంధ్రజ్యోతి): దేశంలో గడిచిన నాలుగేళ్లలో ప్రభుత్వ ఆస్పత్రుల్లో ఆక్సిజన్ బెడ్ల సంఖ్య 825 శాతం పెరిగినట్లు కేంద్ర వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ వెల్లడించింది. దేశవ్యాప్తంగా ప్రస్తుతం 5,15,345 ఆక్సిజన్ బెడ్స్ ఉన్నట్లు తెలిపింది. అన్ని రాష్ట్రాల్లోని ప్రభుత్వ ఆస్పత్రుల్లో ఆక్సిజన్ పడకల వివరాలను కేంద్రం తాజాగా విడుదల చేసింది. ఈ పడకలన్నీ ఈ ఏడాది ఫిబ్రవరి నాటికి అందుబాటులో ఉన్నట్లు తెలిపింది. 2020 ఏప్రిల్ నాటికి మన దేశంలో కేవలం 62,458 ఆక్సిజన్ బెడ్స్ ఉన్నట్లు కేంద్రం పేర్కొంది. ప్రస్తుతం దేశంలో అత్యధికంగా 1,32,314 ఆక్సిజన్ బెడ్స్ మహారాష్ట్రలో ఉన్నాయి. నాలుగేళ్ల క్రితం ఆ రాష్ట్రంలో 11,254 ఆక్సిజన్ బెడ్స్ ఉండేవి. 61,074 ఆక్సిజన్ బెడ్స్‌తో తమిళనాడు రెండో స్థానంలో ఉంది. ఆ తర్వాత స్థానాల్లో ఉత్తరప్రదేశ్(42,221), గుజరాత్(40,708), పశ్చిమబెంగాల్(28,267), కర్ణాటక(27,707) రాజస్థాన్(20,116) నిలిచాయి. తెలంగాణలో 2020ఏప్రిల్ నాటికి సర్కారీ దవాఖానాల్లో 181 ఆక్సిజన్ పడకలుండగా, ప్రస్తుతం వాటి సంఖ్య 13,664కు పెరిగినట్లు కేంద్రం పేర్కొంది. కాగా, దేశవ్యాప్తంగా ఉన్న ఆక్సిజన్ పడకల్లో 25.86 శాతం దక్షిణాది రాష్ట్రాల్లోనే ఉన్నాయి. తమిళనాడు, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కేరళ రాష్ట్రాల్లో 1,33,289 ఆక్సిజన్ బెడ్స్ ఉన్నట్లు కేంద్రం పేర్కొంది.

టీఎస్ పీఈసెట్ షెడ్యూల్ విడుదల

టీఎస్-పీఈసెట్- 2024 షెడ్యూల్‌ను శాత వాహన విశ్వవిద్యాలయం కన్వీనర్ ఆచార్య రాజేష్ కుమార్ సోమవారం విడుదల చేశారు. ఫిజికల్ ఎడ్యుకేషన్‌లో డిగ్రీ, డిప్లమా కోర్సుల్లో ప్రవేశాలకు గాను మార్చి 14 నుంచి మే 15 వరకు దరఖాస్తులు స్వీకరిస్తారు. ఆలస్యరుసుంతో మే 31 వరకు దరఖాస్తు చేసుకునే అవకాశం ఉంటుంది. జూన్ 10 నుంచి 13వ తేదీ వరకు పరీక్షలు నిర్వహిస్తారు.

ఖమ్మంలో చట్టవిరుద్ధంగా పోలీసుల ప్రవర్తన

» సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ ప్రధాన కార్యదర్శి


ఖమ్మం, ఫిబ్రవరి19 (ఆంధ్రజ్యోతి): ఖమ్మం జిల్లా పోలీసులు గ్రామాల్లో చట్టవిరుద్ధంగా వ్యవహరిస్తూ ప్రజలను భయోత్పాతానికి గురి చేస్తున్నారని సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తిరుపతయ్య ఆరోపించారు. తమ పార్టీ కార్యదర్శి అశోక్, కమిటీ సభ్యుడు గోపన్న, సభ్యులు ఎస్కే మదార్, కే సురేష్‌ను ఫిబ్రవరి 14న అదుపులోకి తీసుకున్న పోలీసులు అక్రమంగా నిర్బంధించి ఫిబ్రవరి 16న మెజిస్ట్రేట్ ముందు హాజరుపరిచారని, వీరితోపాటు మరో 24 మందిపై సెక్షన్124-బి కింద కుట్ర కేసులు పెట్టారని విమర్శించారు. సీఎం జోక్యం చేసుకుని పోలీసు శాఖపై సమీక్ష చేయాలని కోరారు.

తుది ఓటరు జాబితా విడుదల

● వీసీలో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్


వీసీలో పాల్గొన్న కలెక్టర్, అదనపు కలెక్టర్‌లు

ఆసిఫాబాద్, ఫిబ్రవరి 19: భారత ఎన్నికల సంఘం నిబంధ నల మేరకు ఓటరు జాబితా సవరణ కార్యక్రమం 2024లో భాగంగా తుది ఓటరుజాబితా రూపొందించి విడుదల చేశామని రాష్ట్ర ప్రధానఎన్నికల అధికారి వికాస్‌రాజ్ అన్నారు. సోమవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర అదనపు ఎన్నికల అధికారి సర్ఫరాజ్ అహ్మద్‌తో కలిసి వీడియోకాన్ఫరెన్స్ ద్వారా అన్నిజిల్లాల కలెక్టర్‌లు, అదనపుకలెక్టర్లు, ఆర్డీవోలు, తహసీల్దార్‌లతో ఓటరు జాబితా, పార్లమెంట్ ఎన్నికల నిర్వహణ, స్వీప్ ఓటింగ్ అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల అధికారి మాట్లాడుతూ ఫారం 6, 7, 8ల ద్వారా అందిన దరఖాస్తులను ఎన్నికల సంఘం నిబంధ నలకు లోబడి పరిశీలించి ఆన్‌లైన్‌లో వివరాలు నమోదు చేసి తుది ఓటర్ల జాబితాను ప్రకటించామని తెలిపారు. రాజకీయ పార్టీల ప్రతినిధులతో ప్రతివారం సమావేశాలు నిర్వహించి వారి సలహాలు,సూచనలు పరిగణలోకి తీసుకొని మృతి చెందిన వారి వివరాలు జాబితాను తొలగించేందుకు నోటీసులు జారీ చేసి విచారణ అనంతరం తొలగించామన్నారు. 18 సంవత్సరాల వయస్సుకలిగిన నూతన ఓటరు నమోదుకు దరఖాస్తులు స్వీకరించిజాబితాలో నమోదుకు చర్యలు తీసుకోవాలన్నారు. సర్వీస్ ఓట్లపై ప్రత్యేకదృష్టి సారించామన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ ఓటరు నమోదు, పేరు, చిరునామా మార్పులు, మరణించిన వారి వివరాల తొలగింపుపై ఎన్నికలసంఘం నిబంధనలకు లోబడిచర్యలు తీసుకొని సమగ్రమైన జాబితా రూపొందించామని తెలిపారు. వచ్చేపార్లమెంట్ ఎన్నికలకు జిల్లాలో సెక్టోరల్ అధికారులకు శిక్షణ ఇచ్చామన్నారు. పోలింగ్ నిర్వహణకు అధికారులు, సిబ్బంది వివరాలు సేకరించామని అలాగే శిక్షణ నిర్వహించామని తెలిపారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ దీపక్ తివారి, వేణు, ఆర్డీవో లోకేశ్వర్‌రావు, సురేష్, తహసీల్దార్‌లు, ఎన్నికల విభాగం అధికారులు పాల్గొన్నారు.



ప్రాణహితకు ప్రాణమొచ్చింది..

● ప్రాజెక్టు పునర్నిర్మాణానికి సర్కార్ పచ్చజెండా ● బడ్జెట్‌లో సాగునీటి రంగానికి రూ.28,024 కోట్ల కేటాయింపు

ప్రాణహిత ప్రాజెక్టు నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం పచ్చజెండా ఊపడంతో ఈ ప్రాంత రైతాంగంలో ఆశలు మరోసారి చిగురిస్తున్నాయి. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వ ఒంటెత్తు పోకడలతో ప్రాణహిత ప్రాజెక్టు నిర్మాణానికి నోచుకోలేదు. పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో ప్రాజెక్టు వద్ద ఒక్క తట్ట మట్టి కూడా తీయలేదు. దీంతో ఈ ప్రాంత రైతాంగం తీవ్రంగా నష్టపోయింది. కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాణహిత ప్రాజెక్టు నిర్మాణపనులను పునఃప్రారంభించేందుకు నిర్ణయం తీసుకోవడం అందుకు బడ్జెట్‌లో నిధులు కేటాయించడంతో జిల్లా రైతాంగం హర్షం వ్యక్తం చేస్తున్నారు. ప్రాజెక్టు నిర్మాణం పూర్తయితే కుమరం భీం ఆసిఫాబాద్, మంచి ర్యాల జిల్లాలోని లక్షల ఎకరాలలో సాగునీరు అంద నుంది. దీంతో ఈ ప్రాంతం పచ్చని పొలాలతో కళకళ లాడనుంది.

రైతాంగంలో చిగురిస్తున్న ఆశలు..

ఆసిఫాబాద్, ఫిబ్రవరి 19: ప్రాణహితకు మళ్లీ ప్రాణం వచ్చింది. నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆ దిశగా అడుగులు వేస్తోంది. కుమరం భీం ఆసిఫాబాద్ జిల్లా కౌటాల మండలం తుమ్మిడి హెట్టి వద్ద ప్రాణహిత నదిపై నిర్మించతలపెట్టిన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సుజల స్రవంతి ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టు పునర్నిర్మాణానికి మోక్షం లభించనుంది.

ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌లో సాగునీటి రంగానికి రూ.28,024 కోట్లు కేటాయించగా ఈ నిధులతో ప్రాణహిత ప్రాజెక్టు నిర్మాణానికి నిధులు కేటాయించనున్నట్లు ప్రకటించింది. దీంతో మళ్లీ ఈ ప్రాజెక్టుపై ఆశలు చిగురిస్తున్నాయి. ప్రాజెక్టు నిర్మాణానికి బడ్జెట్‌లో నిధులు కేటాయిస్తున్నట్లు ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ప్రకటించ డంతో ఈ ప్రాంత రైతుల్లో హర్షం వ్యక్తం అవుతోంది.

2012లో పనులకు శ్రీకారం..

జలయజ్ఞం కార్యక్రమంలో భాగంగా 2008లో ప్రాణహిత చేవెళ్ల ఎత్తి పోతల పథకం ద్వారా 16.40 లక్షల ఎకరాలకు మెట్టసాగు అందించాలన్న లక్ష్యంతో రూ.38,500 కోట్లతో అప్పటి దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 20-11-2012లో కౌటాల మండలం తుమ్మిడిహెట్టి వద్ద ప్రాణహిత చేవెళ్ల పనులకు శ్రీకారం చుట్టారు. ఈ ప్రాజెక్టుతో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో 1,56,500 ఎకరాలు, ఉమ్మడి కరీంనగర్‌లో 1,71,449 ఎకరాలు, ఉమ్మడి నిజామాబాద్‌లో 3,04,500ఎకరాలు, ఉమ్మడి మెదక్ జిల్లాలో 5,19,152ఎకరాలు, ఉమ్మడి నల్గొండ జిల్లాలో 2,29,832 ఎకరాలు, ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో 2,29,704 ఎకరాలు, ఉమ్మడి వరంగల్ జిల్లాలో 11,863ఎకరాలు మొత్తం 16.40లక్షల ఎకరాలలో ఆయకట్టు ఉండేందుకు ప్రత్యేకంగా డిజైన్‌ను రూపొందించారు. ఆ తర్వాత వైఎస్ఆర్ మరణం, ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం విభజనతో పనులు ముందుకు సాగలేదు. ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడిన తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం శ్రీకారం చుట్టిన ఈ ప్రాజెక్టును కాదని ప్రాణహిత ప్రాజెక్టుకు బదులుగా గత బీఆర్ఎస్ ప్రభుత్వం కాళేశ్వరం, మేడిగడ్డ ప్రాజెక్టులను నిర్మించింది. దీంతో ఈ ప్రాంతం నుంచి ప్రాణహిత ప్రాజెక్టు నిర్మించాలని పెద్దఎత్తున నిరసనలతో తమ డిమాండ్‌ను ఇక్కడి ప్రాంతవాసులు వినిపించారు.

రెండోసారి అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రాణహితకు ప్రత్యామ్నాయంగా వరద నదిపై తుమ్మిడిహెట్టి ప్రాంతంలో ప్రాజెక్టును నిర్మిస్తామని ప్రకటించింది. 152 మీటర్ల ఎత్తుకు మహారాష్ట్ర ప్రభుత్వం ఒప్పుకోవడంలేదని దీని ఎత్తును తగ్గించి 148 మీటర్ల ఎత్తుతో ప్రాజెక్టును నిర్మించేందుకు తెలంగాణ- మహారాష్ట్ర ప్రభుత్వాల మధ్య ఒప్పందాన్ని కుదుర్చుకోవడం జరిగింది. ప్రాజెక్టు నిర్మాణంపై మహారాష్ట్ర ప్రభుత్వంతో ఒప్పందం కుదిరిందని ప్రాజెక్టు నిర్మాణం చేపట్టడమే తరువాయి అని బీఆర్ఎస్ ప్రభుత్వం అప్పట్లో హడావిడి చేసింది. తదనంతరం ఎన్నికలు సమీపించడం రాజకీయ పరిణామాలు చోటుచేసుకోవడంతో బీఆర్ఎస్ ప్రభుత్వం ఓటమి పాలైంది. దీంతో ప్రాణహితనిర్మాణంపై నీలినీడలు అలుముకున్నాయి. ఉమ్మడి రాష్ట్రంలో గత కాంగ్రెస్ ప్రభుత్వం ప్రారంభించిన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ప్రాణహిత చెవెళ్ల ప్రాజెక్టును పూర్తిచేయాలని కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం భావిస్తోంది. ఈ ప్రాజెక్టును పూర్తిచేసి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాతో పాటు ఇతర జిల్లాలకు సాగు నీరందించాలన్న లక్ష్యంతో ముందుకు పోతున్నది. ఇటీవల ప్రకటించిన ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌లో సాగునీటి రంగానికి రూ.28.024 కోట్లనిధులను కేటాయిస్తూ ప్రాణహిత ప్రాజెక్టు నిర్మాణానికి నిధులు వెచ్చించనున్నట్లు ప్రకటించింది.


తుమ్మిడిహెట్టి వద్ద ప్రాణహిత- చేవెళ్ల ప్రాజెక్టుకు దివంగత ముఖ్యమంత్రి వైఎస్ఆర్ శంకుస్థాపన చేసిన శిలాఫలం

ప్రాజెక్టు నిర్మాణం త్వరగా చేపట్టాలి..

చరణ్‌దాస్, తుమ్మిడిహెట్టి



ప్రాణహిత ప్రాజెక్టు నిర్మాణపనులను త్వరగా చేపట్టాలి. ప్రాజెక్టు నిర్మాణం పూర్తయితే ఈ ప్రాంత బీడుభూములు సస్యశ్యామలమవుతాయి. ప్రాజెక్టుకు నిధులు కేటాయించి పనులను వేగిరం చేయాలి. గతంలో మాదిరిగా కాకుండా ఈసారైనా ప్రాజెక్టును పూర్తిస్థాయిలో నిర్మించి రైతాంగాన్ని ఆదుకోవాలి.

ప్రభుత్వ నిర్ణయం హర్షనీయం:

ప్రకాష్, తుమ్మిడిహెట్టి



ప్రాణహిత ప్రాజెక్టు నిర్మాణానికి ప్రభుత్వం నిధులు విడుదల చేస్తున్నట్లు ప్రకటించడం హర్షనీయం. ప్రాజెక్టు నిర్మాణం వల్ల ఈప్రాంతంలో వ్యవసాయ రంగం అభివృద్ధి చెందుతుంది. రైతులు ఆర్థికంగా బలపడతారు. ప్రాజెక్టు ముంపు ప్రాంతాల్లోని రైతులకు అన్యాయం జరగకుండా చూడాలి.

బాధితులకు అండగా ఉంటాం: ఎస్పీ

ఆసిఫాబాద్, ఫిబ్రవరి 19: శాంతిభద్రతల పరిరక్షణలో బాధితులకు అండగా ఉంటామని ఎస్పీ సురేష్‌కుమార్ అన్నారు. సోమవారం జిల్లాపోలీసు కార్యాలయంలో ప్రజావాణి సందర్భంగా వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన బాధితులు సమర్పించిన అర్జీలను ఎస్పీ స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్పీ ప్రజావాణిలో బాధితుల నుంచి వచ్చిన ఫిర్యాదులపై ఆయా పోలీసుస్టేషన్‌ల అధికారులతో మాట్లాడుతూ బాధితులకు న్యాయం చేయడంలో వేగంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

కృషి, పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చు..

కృషి, పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చని ఎస్పీ సురేష్ కుమార్, కలెక్టర్ హేమంత్ అన్నారు. అథ్లెటిక్స్, యోగాలో ప్రతిభ కనబర్చిన ఒకేకుటుంబానికి చెందిన శకుంతల, దీప్తి, ఆనందరావును సోమవారం అభినందించారు. ఈనెల 10న హైదరాబాద్ గచ్చిబౌలి స్టేడియంలో నిర్వహించిన నేషనల్ మాస్టర్ అథ్లెటిక్స్ చాంపియన్ షిప్ పోటీల్లో బూర్గుడ గ్రామానికి చెందిన శకుంతల 10కి.మీ పరుగు పందెంలో 50ప్లస్ ఏజ్‌గ్రూప్ విభాగంలో మొదటి స్థానంలో నిలిచింది. అలాగే ఈనెల 4న బెల్లంపల్లి ఆర్యవైశ్య భవనంలో నిర్వహించిన నేషనల్ లెవల్ యోగా చాంపియన్ షిప్ పోటీలో దీప్తి రెండోస్థానం వచ్చింది. ఆనంద్‌రావు మూడోస్థానంలో నిలిచారు. ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు ప్రతిభకనబర్చినందుకు వారి వారి కార్యాలయాల్లో ఎస్పీ, కలెక్టర్ అభినందించారు.


శకుంతల, దీప్తి, ఆనందరావును సన్మానిస్తున్న ఎస్పీ సురేష్‌కుమార్

ఎమ్మెల్యేను కలిసిన మున్సిపల్ కమిషనర్

ఆసిఫాబాద్, ఫిబ్రవరి 19: ఇటీవల మున్సిపల్ కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన భుజంగరావు సోమవారం ఎమ్మెల్యే కోవ లక్ష్మిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆమెకు పుష్పగుచ్ఛం అందజేశారు. కార్యక్రమంలో జడ్పీటీసీ నాగేశ్వర్ రావు, సిబ్బంది నాగేందర్, వంశీ, శంకర్ పాల్గొన్నారు.


ఎమ్మెల్యేకి పుష్పగుచ్ఛం అందజేస్తున్న కమిషనర్

ప్రారంభమైన ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ఠాపన


హోమంలో పాల్గొన్న భక్తులు

వాంకిడి, ఫిబ్రవరి 19: మండలకేంద్రంలోని ఇందిరా నగర్ కాలనీలో అభయాంజనేయస్వామి శివపంచాయతన విగ్రహప్రతిష్ఠాపన మహోత్సవం సోమవారం అంగరంగ వైభవంగా ప్రారంభమైంది. ఈ సందర్భంగా శివకేశవ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం 108కలశాలు, నవగ్రహాలతో భాజాభజంత్రీల మధ్య శోభాయాత్ర నిర్వహించారు. అనంతరం ప్రత్యేకపూజలు, యాగశాల ప్రవేశం, అగ్ని ప్రతిష్ఠ, నవగ్రహ పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో వేదపండితులు గౌతంశర్మ, సీతారాంశర్మ, శంకర్‌శర్మ, మాజీసర్పంచ్ తుకారాం, ఎస్సైసాగర్, నిర్వాహ కులు, భక్తులు పాల్గొన్నారు.

ఉపాధి పనులు పరిశీలించిన ఎంపీడీవో

దహెగాం, ఫిబ్రవరి 19: మండలంలోని ఐనం గ్రామంలో ఉపాధిహామీ పథకంలో కూలీలు చేస్తున్న చెరువు పూడిక తీత పనులను ఎంపీడీవో రాజేందర్ సోమవారం పరిశీలించారు. పనులను కొలతల ప్రకారం చేపట్టాలన్నారు. ఐనం, బీబ్రా, కోత్మీర్, బోర్లకుంట, ఇట్యాల గ్రామంలోని నర్సరీలను పరిశీలించి పనులు వేగవంతం చేయాలని సూచించారు.

చికిత్స పొందుతూ యువకుడి మృతి

చెన్నూరు, ఫిబ్రవరి 19: కిష్టంపేట వద్ద ఆదివారం జరిగిన రోడ్డుప్రమాదంలో గాయపడిన నాయిని గోవర్ధన్(22) మృతిచెందినట్లు సీఐ రవీందర్ తెలిపారు. లారీ బైక్ ఢీకొన్న ఘటనలో ఇద్దరు యువకులకు తీవ్రగాయాలు కాగా చెన్నూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించామన్నారు. మెరుగైన వైద్యం కోసం కరీంనగర్‌లోని ప్రైవేటు ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ అర్ధరాత్రి గోవర్ధన్ మృతి చెందినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ మేరకు కేస దర్యాప్తు చేస్తున్నామన్నారు.

భర్త రిమాండ్

కాసిపేట, ఫిబ్రవరి 19: కాసిపేట పోలీస్‌స్టేషన్ పరిధిలోని కోమటిచేనుకు చెందిన భార్య వసంతపై భర్త గెడం వెంకటేశ్వర్ హత్యయత్నం చేయగా కేసు నమోదుచేసి సోమవారం అదుపులోకి తీసుకుని రిమాండ్‌కు తరలించినట్లు ఎస్ఐగంగారాం తెలిపారు. ఈనెల14న వసంతకొడుకుతో కోమటిచేనులోని తల్లిగారింట్లో నిద్రిస్తుండగా వారిపై డీజీల్ పోసి నిప్పంటించి పారిపోయాడు. స్థానికులు గమనించి వారిని కాపాడారు. భార్య ఫిర్యాదు మేరకు భర్త వెంకటేశ్వర్‌ను అదుపులోకి తీసుకుని కోర్టులో హాజరుపర్చగా జడ్జి రిమాండ్ విధించినట్లు తెలిపారు. ఆసిఫాబాద్ సబ్‌జైలుకు నిందితున్ని తరలించినట్లు తెలిపారు.

హత్యాయత్నం కేసులో..

కాసిపేట, ఫిబ్రవరి 19: దేవాపూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని రొట్టెపల్లికి చెందిన రాంటెంకి సురేష్ భార్య భద్రుబాయిని హత్య చేసేందుకు యత్నించిన ఘటనలో భర్తసురేష్‌ను రిమాండ్‌కు తరలించినట్లు ఎస్ఐ ఆంజనేయులు తెలిపారు. శుక్రవారం భద్రుబాయిని సురేష్ ఎడ్ల బండికి కట్టి ఈడ్చుకు వెళ్లి హత్య చేసేందుకు ప్రయత్నించాడు. కుటుంబీకుల ఫిర్యాదుమేరకు కేసు దర్యాప్తు చేపట్టామన్నారు. సురేష్ అదుపులోకితీసుకుని రిమాండ్‌కు తరలించినట్లు ఎస్ఐ తెలిపారు.

ఘనంగా ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి


కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కోవలక్ష్మి


చింతలమానేపల్లిలో..


బెజ్జూరులో..


దహెగాంలో ర్యాలీ


వాంకిడిలో..


పెంచికలపేట దరోగపల్లిలో

ఆసిఫాబాద్, ఫిబ్రవరి 19: ఛత్రపతి శివాజీ గొప్పచక్రవర్తి అని, ఆయన సేవలు గుర్తు చేసుకోవడం చారిత్రక అవసరమని ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి అన్నారు. జిల్లా కేంద్రంలో ఛత్రపతి శివాజీ జయంతి సందర్భంగా మాజీఎమ్మెల్యే ఆత్రం సక్కు, ఆరెసంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు జైరామ్, జడ్పీటీసీ నాగేశ్వరరావు, కాంగ్రెస్‌ఇన్‌చార్జి శ్యాంనాయక్‌తో కలిసి శివాజీవిగ్రహానికి పూల మాలలువేసి నివాళులు అర్పించారు. అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ ఛత్రపతి శివాజీ యుద్ధనీతి రాజనీతి ఎంతో తెలిసిన వాడని కొనియాడారు. అటువంటి వ్యక్తిజయంతి వేడుకలు నిర్వహించుకోవడం సంతోషంగా ఉందన్నారు. అంతకుముందు అంబేద్కర్, వివేకానంద,గాంధీ,పొట్టిశ్రీరాములు చౌక్‌ల మీదుగా భారీర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఆరె సంక్షేమసంఘం రాష్ట్రకార్యదర్శి తిరుపతి,బిక్కాజీ, అలీబీన్‌అహ్మద్, కమలాకర్, నాగయ్య, మారుతి, సంతోష్ పాల్గొన్నారు.

కాగజ్‌నగర్: కాగజ్‌నగర్ పట్టణం లారీ చౌరస్తాలో జయంతిని ఘనంగా నిర్వహించారు.ఈసందర్భంగా బీజేపీ జిల్లాఅధ్యక్షుడు డాక్టర్‌శ్రీనివాస్ మాట్లాడుతూ శివాజీమహారాజ్ ఆశయసాధన కోసం అంతా కృషిచేయాలన్నారు. సమావేశంలో హిందూ ఉత్సవసమితి, బజరంగ్‌దళ్ నాయకులు శివాగౌడ్, లెక్కల మురళీ, జిలకరపోశం, కొంగస త్యనారాయణ, సిందం శ్రీనివాస్, అరుణ్‌లోయా పాల్గొన్నారు.

చింతలమానేపల్లి/బెజ్జూరు/దహెగాం/రెబ్బెన/వాంకిడి/కెరమెరి/సిర్పూర్(టి)/కౌటాల/పెంచికలపేట: మండలాల్లో ఆరెకుల సంక్షేమ సంఘాల ఆధ్వర్యంలో జయంతిని ఘనంగా నిర్వహించారు. కాషాయ జెండాను ఆవిష్కరించారు. మహిళలు మంగళహారతులిచ్చి శివాజీ విగ్రహం, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో ఆయా మండలాల ఆరె సంఘం నాయకులు, ప్రజాప్రనిధులు, వివిధపార్టీల నాయకులు పాల్గొన్నారు.


కెరమెరిలో..


కౌటాలలో


కాగజ్‌నగర్‌లో..


రెబ్బెనలో..

ప్రతి దరఖాస్తు పరిష్కారం దిశగా చర్యలు: కలెక్టర్

ఆసిఫాబాద్, ఫిబ్రవరి 19: ప్రజావాణి కార్యక్రమంలో అందిన ప్రతిదరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హేమంత్ బోర్కడే అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ దాసరి వేణు, కాగజ్‌నగర్ ఆర్డీవో సురేష్‌తో కలిసి అర్జీదారుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. జైపూర్ మండలం సోనుపటేల్ గూడకి చెందిన గేడాం నందినిప్రియ తాను డిగ్రీ పూర్తి చేశానని, తనకు ఉపాధి కల్పించాలనిదరఖాస్తు చేసుకున్నారు. కాగజ్‌నగర్ మండలం భట్టుపల్లి గ్రామానికి చెందిన పోతరాజుల రోజారమణి తమకు గ్రామశివారులో ఉమ్మడి వారసత్వం వ్యవసాయం భూమి ఉందని, కానీ భూమి మొత్తం ఒకరిపేరిట కొనసాగుతోందన్నారు. సమాన భాగాలుగా విభజించి పట్టాపాసు పుస్తకాలు మంజూరు చేయాలని దరఖాస్తు అందజేశారు. బెజ్జూరు మండలం సలుగుపల్లికి చెందిన దేటి మల్లయ్య తనకు భూమికి పట్టాదారు పాసుపుస్తకం అందజేయాలని, అడ గ్రామపంచాయతీ వాడిగూడకు చెందిన రాజ్యలక్ష్మి తాను డిగ్రీపూర్తిచేశానని ఉపాధి కల్పించాలని దరఖాస్తు అందజేశారు. ఆసిఫాబాద్ మండలం చోర్‌పల్లి, భీంపూర్‌కు చెందిన బాబురావు తాను నిరుపేదనని ఉపాధి కల్పించాలని,


అర్జీలు స్వీకరిస్తున్న కలెక్టర్ హేమంత్ బోర్కడే

దస్నాపూర్‌కు చెందిన సంజీవ్ తన తండ్రి పేరిట ఉన్న పట్టా భూమిని నాలుగువరుసల రహదారి నిర్మాణంలో ముంపునకు గురైందని, దీనిని సవరించి విరాసత్ చేసి పట్టాదారు పాసు పుస్తకం అందజేయాలని కోరారు. కాగజ్‌నగర్ పట్టణంలోని నజ్రుల్‌నగర్‌కు చెందిన మధుమండల్ నిరుపేద అయిన తనకు కేజీబీవీ పాఠశాలలో ఉపాధి కల్పించాలని అర్జీ సమర్పించారు. కార్యక్రమంలో ఆర్డీవో లోకేశ్వర్‌రావు, జడ్పీ సీఈవో అనిల్‌కుమార్ పాల్గొన్నారు.

రాష్ట్ర కార్యవర్గంలో కౌటాల అధ్యాపకులకు చోటు

కౌటాల, ఫిబ్రవరి 19: తెలంగాణ రాష్ట్ర వృత్తివిద్యా జూనియర్ కళాశాల కాంట్రాక్టర్ లెక్చరర్ల అసోసియేషన్ సంఘంలో కౌటాలకు చెందిన లెక్చరర్లకు చోటు లభించిం ది. కౌటాలకళాశాలకు చెందిన కె రాంబాబు రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఎన్నికకాగా, తిప్పారపుబాబు రాష్ట్ర సంయుక్తకార్యదర్శిగా, బి మోతీలాల్ నాయక్‌ను రాష్ట్ర ఎగ్జిక్యూటివ్‌గా నియమించినట్లు వ్యవస్థాపక అధ్యక్షుడు కొలిపాక మధు ఒక ప్రకటనలో తెలిపారు.

రంగనాయక ఆలయంలో హనుమాన్ చాలీసా

బెజ్జూరు, ఫిబ్రవవరి 19: మండల కేంద్రంలోని రంగనాయక ఆలయంలో సోమవారం అయోధ్య బాలరాముడి దర్శణానికి వెళ్లివచ్చిన భక్తులు హనుమాన్ చాలీసా పఠించారు.

కార్యక్రమంలో బీజేపీ నాయకులు బాలకృష్ణ, శంకర్, ఎంపీటీసీ శ్రీనివాస్ పాల్గొన్నారు.

'చలో హైదరాబాద్' కార్యక్రమం వాయిదా

సిర్పూర్(టి), ఫిబ్రవరి 19: డిమాండ్ల సాధన కోసం మంగళవారం చేపట్టిన చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని వాయిదా వేసినట్లు రాష్ట్ర అర్చకుల సంఘం ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ విషయాన్ని గమనించాలని ఆయన కోరారు.



నిర్దేశించిన లక్ష్యాలను సమష్టి కృషితో సాధించాలి


కేకే ఓసీలో సీఎండీని సన్మానిస్తున్న అధికారులు

మందమర్రి టౌన్, ఫిబ్రవరి 19: సింగరేణికి ఈ ఆర్థిక సంవత్సరం నిర్దేశించిన వార్షిక ఉత్పత్తి లక్ష్యాలను సమష్టి కృషితో సాధించాని సీఎండీ బలరాం అన్నారు. సోమవారం కేకే ఓసీని ఆయన సందర్శించారు. జరుగుతున్న పనులను పరిశీలించారు. ఉత్పత్తి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నిర్దేశించిన లక్ష్యాలతో పాటు అదనపు ఉత్పత్తి సాధించాలన్నారు. అప్పుడే ఏరియాలు అభివృద్ధిలో ముందుంటారని తెలిపారు. ప్రమాదాలు లేని సంస్థ లక్ష్యంగా ప్రతి ఒక్కరు విధుల్లో రక్షణ సూత్రాలు పాటించాలన్నారు. ఆయనతో పాటు ప్రాజెక్టు అండ్ ప్లానింగ్ శ్రీనివాస్, జీఎం మనోహర్, ఓసీ ప్రాజెక్టు అధికారి రమేష్, మేనేజర్ వీరయ్య, తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణకు ఉపాధి కల్పతరువు సింగరేణి


మాట్లాడుతున్న సింగరేణి సీఎండీ బలరాం

మందమర్రి టౌన్, ఫిబ్రవరి 19: తెలంగాణకు ఉపాధి కల్పతరువు సింగరేణి అని ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి అన్నారు. సోమవారం సింగరేణి సింటార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన స్కిల్ డెవలప్మెంట్ ట్రైనింగ్ సెంటర్ ప్రారంభోత్సవానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయా వృత్తిశిక్షణ తరగతి గదులను ప్రారంభించారు. అనంతరం హాజరైన అభ్యర్థులను ఉద్దేశించి మాట్లాడారు. స్థానికులకు 80శాతం ఉద్యోగాలివ్వాలని సీఎండీకి విన్నవించిన వెంటనే అనుమతించారని అన్నారు. బెల్లంపల్లి, శ్రీరాంపూర్, భూపాలపల్లి, మంథని, తదితరప్రాంతాల్లో ఆయా విద్యార్హతలు ఉన్న వారికి వృత్తి నైపుణ్య శిక్షణ ఇవ్వడం ద్వారా ఉపాధి అవకాశాలు లభిస్తాయని అన్నారు. సీఎండీ బలరాం మాట్లాడుతూ సింగరేణిలోనే మొదటి స్కిల్ సెంటర్‌ను మందమర్రిలో ప్రారంభించడం ఆనందంగా ఉందని తెలిపారు. నిరుద్యోగులకు ఈ ట్రైనింగ్ సెంటర్ ఒకవరం లాంటిదన్నారు. అందివచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. సింగరేణి డైరెక్టర్ (ఆపరేషన్‌పా) ఎన్‌వీకే శ్రీనివాస్ మాట్లాడుతూ మొదటిసారి మందమర్రిలో ఏర్పాటు చేసిన ఈ సెంటర్ ఆదర్శంగా నిలవాలన్నారు. ముందు ముందు సింగరేణి వ్యాప్తంగా స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లు ఏర్పాటు చేస్తామని తెలిపారు.

ఏరియా జీఎం మనోహర్ మాట్లా డుతూ వివేక్‌వెంకటస్వామితోపాటు సీఎండీ ప్రత్యేక చొరవ తీసుకొని సెంటర్ ఏర్పాటు చేయాలని కోరారని, వారి కోరిక మేరకు అతి తక్కువసమయంలో అందుబాటులోకి తెచ్చామన్నారు. కార్యక్రమంలో శ్రీరాంపూర్ జీఎం సంజీవరెడ్డి, విద్యానంద్ రాష్ట్ర జాయింట్ డైరెక్టర్, అధికారుల సంఘం జనరల్ సెక్రెటరీ పెద్ది నర్సింహులు, గుర్తింపుసంఘం అధ్యక్షుడు వాసిరెడ్డిసీతారామయ్య,సెక్రెటరీ జనరల్ జనక్‌ప్రసాద్ పీఎం శ్యాంసుందర్, ఆయా గనుల డిపార్టుమెంట్ల హెచ్‌వోడీలు పాల్గొన్నారు.